

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 13 ఆగస్టు 2025

పేజీలు 11




# విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం

## కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**
విద్యార్థులలో రక్తహీనతను తగ్గించి ఆరోగ్యాన్ని మెరుగు పరచడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దశగా విద్యార్థులకు నులిపురు గుల మందు బిళ్లలు ప్రభుత్వం అందిస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం కొర్లగుంట లోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఆల్బెండజోల్ మా త్రలు మింగించారు. కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో 1 నుండి 19 సంవత్స రాలు వయసు కలిగిన 4,97, 511 మంది విద్యార్థుల కు కడుపులో ఉన్న నులి పురుగులు నిర్మూలనకై ఆల్బెండ జోల్ అందజేశా మని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ మాట్లాడుతూ పిల్లలకు ఆల్బెండజోల్ మందు బిళ్ళలను మింగించడమే లక్ష్యంగా జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశా లల యందు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, స్కూల్ టీచర్లు, అంగన్వాడీ కార్యకర్తలు సమన్వ యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నారని తెలిపారు. డీఈఓ కేవీఎన్ కుమార్, ప్రోగ్రాం స్టేట్ నోడల్ ఆఫీసర్స్ డాక్టర్ శ్రీనివాస వర్మ, డాక్టర్ సౌజన్య లక్ష్మీ, డీపీఎమ్ఏ డాక్టర్ శ్రీనివా సరావు, ఆర్బీఎస్కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రెడ్డి ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సింధు, డిప్యూటీ డెమోలు కిరణ్ కుమార్, ఖాజావల్లి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే పులివర్తి నాని..

వివరాలు 5లో








## దేశభక్తిని చాటేందుకు యువత కృషి చేయాలి

వెయ్యి అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ..

కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

4లో..



8లో

## శెట్టిపల్లి భూముల సమస్యకు త్వరలో పరిష్కారం..

జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ హామీ..

## యూరియా కోసం రైతుల అగచాట్లు



2లో




# ఐలవ్ సూళ్లూరుపేట ఐకాన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణానికి అటు శ్రీహరికోట రాకెట్ కేంద్రానికి ముఖ ద్వారంగా, ఫ్లెమింగో పక్షులకు విడిదికి అనుకూలంగా ఉన్న పులికాట్ సరస్సు, అంతే కాకుండ సర్కిల్ లో ఉన్న మేరి మాత ఆలయం, మరియు అందరిని చల్లగా చూసే శ్రీ చెంగాళమ్మ అమ్మవారికి పుట్టినిల్లుగా ఉన్న సూళ్లూరుపేటని అందరికి గుర్తుకు వచ్చే విధంగా మున్సిపల్ కమీషనర్ కె. చిన్నయ్య ఆలోచన మేరకు సూళ్లూరుపేట హెూలీ క్రాస్ సమీపంలో నాలుగు రోడ్ల సెంటర్ లో ఏర్పాటు చేసిన ఐ. లవ్ సూళ్లూరుపేట పార్క్ ను ప్రారంభోత్సవానికి మంగళ వారం సూళ్లూరుపేట నియోజిక వర్గం మ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ విచ్చేసి ఆమె చేతుల మీదుగా ప్రారంబించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూళ్లూరుపేట మున్సిపాలిటీని అన్ని విదాలుగా అభివృద్ధికి నా వంతు కృషి చేసి పట్టణ ప్రాంతాన్ని సుందరవదనంగా తీర్చి దిద్దాలని తెలిపారు. అంతే కాకుండ సూళ్లూరుపేట పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన టౌన్‌గా అన్ని విధాల అభివృద్ధి చేస్తామని, కాళంగి నదికి ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డ్ ను పూర్తిగా తీసివేసి అక్కడ పట్టణ ప్రజలకు పార్కు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని మేము అన్ని విధాల అభివృద్ధి చేస్తుంటే మాపై నిందలు వేయడం సరికాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మెన్ రబ్బల శ్రమంత రెడ్డి, తెదేపా నాయుకులు తిరు మూరు సుదాకర్ రెడ్డి, ఆకుతోట రమేష్, కొక్కు శంకరయ్య,ఎ.జి కిషోర్, పేరు మాలు, శ్రీధర్, పద్మ,జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డెత్ క్లైమ్‌లను వేగంగా పరిష్కరించండి

## - రీజినల్ పిఎఫ్ కమిషనర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** డెత్ క్లైమ్ లను వేగంగా పరిష్కరించేందు కు చర్యలు చేపడుతున్నట్లు కడప రీజినల్ పిఎఫ్ కమిషనర్ రవితేజ కుమార్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు కడప ప్రాంతీయ పీఎఫ్ కార్యాలయం పరిధిలో ఈపీఎఫ్వో సభ్యులు, యాజమా న్యాలు, పెన్షనర్లకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.జులై నుంచి సెప్టెంబరు వరకు ప్రత్యేక కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈపీఎఫ్ సభ్యుడు చనిపోయి నెలలు, ఏళ్లు గడు స్తున్నా డైత్ క్లైమ్లు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి కుటుంబ సభ్యులు యాజమాన్యాల ద్వారా కడప, కర్నూలు, అనంతపురం, తిరుపతి, నెల్లూరు జిల్లా కార్యాలయాల్లో సంబంధిత ధ్రువ పత్రాలను అందజేయాలని సూచించారు. ఈపీఎఫ్ సభ్యుడు తన జీవిత కాలంలో యూనివర్సల్ అకౌంట్ నంబరు కు ఇ-నామినేషన్ జతచేసి ఉన్నట్లయితే.. అతని మరణాంతరం. అతడి కుటుంబ సభ్యులు ఆన్లైన్లోనే డెత్ క్లైమ్లు సమర్పించవచ్చన్నారు. కడప ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని కడప,అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల పరిధిలోని యాజమా న్యాలు, ఈపీఎఫ్ సభ్యులు, నామినీలు డెత్ క్లైమ్లకు సంబంధించిన వివరాలను లేదా ఫిర్యాదులను 9491138280 చరవాణి నంబరుకు ఫోన్ చేసిగాని వాట్సప్ ద్వారా గాని పంపవచ్చని వివరించారు.



# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ పార్వతి హెచ్చరించారు. మండలంలోని పెద్ద కొండా మరి రెవిన్యూ గ్రామానికి సంబంధించిన 922/ఎ సర్వేనెంబర్ నందు గల సుమారు రెండు ఎకరాల భూమిలో దురాక్రమణ చేసి చెట్లు నాటుతుండగా వారిని అడ్డుకొని చెట్లను కార్యాలయం వద్దకు తీసుకొచ్చారు. ప్రభుత్వ భూమిలో ఎలాంటి దురాక్రమణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన శిక్షలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

## - డిఆర్ఓ మోహన్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** అజాది కా అమృత్ మహెూత్సవ్ లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం అమల లో భాగంగా బుధ వారం ఉదయం 9.30 గంటలకు చిత్తూరు నగ రంలో విద్యాశాఖ, పోలీసు శాఖ, జిల్లా ప్రభుత్వ వివిధ శాఖల ఆధ్వర్యంలో ర్యాలీని ఘనంగా నిర్వహించనున్నారని, డిఆర్ఓ కే మోహన్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చిత్తూరు లోని గాంధీ విగ్ర హం కూడలివద్దర్యాలీనిర్వహించదరు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాల్గొంటారు. ఈ కార్యక్రమాలలో జిల్లా సంయుక్త కలెక్టర్ జి.విద్యాదరి, అడిషనల్ ఎస్పీ , డిఈఓ వరలక్ష్మి, డిఐఈఓ, డిఎస్ డిఓ, డివైఓ, మున్సిపల్ కమిషనర్, తదితర జిల్లా అధికారులు తదితరులతో కలిసి ర్యాలీని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులతో మానవహారం గా ఏర్పడి జాతీయ జెండాతో ర్యాలీని నిర్వహిస్తారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల , జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ప్రభుత్వ జూనియర్ కాలేజ్, విద్యార్థినీ విద్యార్థులు, ఏఎన్ఎంలు, తదితర విద్యాసంస్థల నుంచి సుమారు మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు,వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొననున్నారు.

## యూరియా కోసం

# రైతుల అగచాట్లు

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** యూరి యా కోసం రైతులు అగచాట్లు పడుతు న్నారు. మండల వ్యాప్తంగా వరి నాట్లను రైతులు వేసే క్రమంలో ఉన్నారు. ఇందు లో భాగంగా యూరియాకు ప్రాధాన్యత పెరిగింది. దీంతో ఉదయం నుంచి సా యంత్రం వరకు ఉన్నప్పటికీ ఒక బస్తా కూడా దక్కలేదని రైతులు వాపోతు న్నారు. ప్రభుత్వం స్పందించి రైతులకు యూరియాను సరఫరా చేయాలని వారు కోరుతున్నారు. పట్టణంలోని పలు ఎరు వుల దుకాణాల వద్ద రైతులు పడిగా పులు కాస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# శ్రీకాళహస్తి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహ స్తి నియోజకవర్గం వివిధ మండలాలు పిఎసిఎస్ చైర్మన్లు శ్రీకాళహస్తి నియోజక వర్గం శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డిని మంగళవారం ఘనంగా సన్మానిం చారు. ఈ సదవకాశం కల్పించినందుకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యేని దుషలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపి రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు పాటు పడుతామని తెలిపారు. పిఎసిఎస్ చైర్మన్లు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చిత్తూరు కోర్టుకు హాజరైన టీడీపీ నాయకులు



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నేతలు మంగళ వారం చిత్తూరు కోర్టుకు హాజరయ్యా రు. ప్రతిపక్ష నేత హెూదాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రామకుప్పం మండలం కొల్లుపల్లిలో పర్యటించినప్పుడు చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో టిడిపి నేతలపై వివిధ కేసులు నమోదయ్యాయి. టిడిపి నాయకులు మాట్లాడుతూ త్వరలో తమకు న్యాయం జరుగుతుందన్న దృఢ సంకల్పం వ్యక్తపరిచారు.

# క్రీడా ప్రతిభా అవార్డులకు దరఖాస్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 29వ తారీకున ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా పలు క్రీడలలో ప్రతిభ చూపిన వ్యక్తిగత, పాఠశాలల టీమ్లకు క్రీడా ప్రతిభా అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ కేవీఎన్ కుమార్ తెలిపారు. 2024-25 సంవత్స రానికి స్కూల్ గేమ్స్ లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ చూపిన పాఠశాలలకు టీమ్ ఈవెంట్స్, వ్యక్తిగత ఈవెంట్ల విభాగంలో ఈ అవార్డులు అందజేస్తామన్నారు. ప్రతిభగల క్రీడాకా రులు ఈనెల 18వ తేదీలోపు దరఖాస్తుల ను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

# కలెక్టర్‌ను కలిసిన శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ పి.భవానీ ప్రసాద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పుర పాలక సంఘం మున్సిపల్ కమిషనర్‌గా పి.భవాని ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం మున్సి పాలిటీ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో 2 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరికి నులిపురుగుల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ ప్రతి ఒక్కరికి అందించామని మండల వైద్యధికారి జితేంద్ర అన్నారు. మండల కేంద్రమైన పెళ్లకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు వారు విద్యార్థులకు మాత్రలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లలకు రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు వస్తాయని వివరించారు. ఆరోగ్యంగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారని, అందుకు ప్రతి ఒక్కరూ నూలిపురుగులు మందులను తీసుకొని నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రమీల రాణి, సీ. హె.చ్ ఓ శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారమ్మకు నిమ్మకాయలతో అలంకరణ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ



చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. అమ్మవారిని నిమ్మకాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## నులిపురుగులను నివారించుకుందాం



**యాదమరి, మేజర్‌న్యూస్:** నులి పురుగులు దినోత్సవం సందర్భంగా మండలంలోని కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ నందు మంగళవారం భోజనాలు అనంతరం విద్యార్థులకు అల్ బెండోజల్ మాత్రలను వైద్య శాఖ సిబ్బంది సహకారంతో ఇచ్చారని ప్రిన్సిపాల్ ఎ.పి.లలిత తెలిపారు. తరచు పిల్లలకి కడుపులో నులి పురుగుల చే ఇబ్బందులు లేకుండా నివారించుటకోసం ఈ మాత్రలు ప్రభుత్వం అందిస్తూన్నది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో యం.పి.హెచ్.ఇ.ఒ మునీంద్రరాజు, యం.ఎల్.హెచ్.పి. నిర్మల ఉపాధ్యాయులు కనకాచారి, మదన్ మోహన్,సుధాకర్, రమాదేవి, ఆశ,ఎ.ఎన్.యం.మహేశ్వరి,ఆశ వర్కర్ ఈశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా



కత్తెరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు మంగళవారం ఆల్బెండజిల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. భువనేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఫిబ్రవరి, ఆగస్టు నెలలో రెండు సార్లు 1 సంవత్సరం నుండి 19 సంవత్సరం లోపు పిల్లలకు మాత్రలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. దీని వలన పిల్లలో రక్తహీనత నివారణ, పోషణ గ్గ్రాహణ్యత మెరుగుపడతాయని,చదువు పై ఏకాగ్రత,నేర్చుకొనే సామర్థ్యం కలిగి ఉంటుందని,మానసిక శారీరక ఎదుగుదల కలిగి ఉందురని చెప్పారు. కార్యక్రమం లో అన్ని స్కూల్స్ , అంగన్వాడీ, సిబ్బంది, ఆరోగ్యపర్యవేక్షణ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ మిధున్ రెడ్డి విడుదల కోసం పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి విడుదల కోసం వైసిపి రాష్ట్ర కార్యదర్శి పేట ధనంజయల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల వైసీపీ శ్రేణులు మంగళవారం చవట గుంట ఆవుదేవర నందీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ మిధున్ రెడ్డి కడిగిన ముత్యం లాగా బయటకు రావాలని వారు పూజలు చేశారు. త్వరలోనే మిధున్ రెడ్డికి బెయిల్ మంజూరై ప్రజాక్షేత్రంలోకి రానున్నారని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## చవితి ఉత్సవాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని వాకాడు వలయాధికారి హుస్సేన్ భాష తెలిపారు.మంగళవారం చిట్టమూరు పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడారు. చవితి ఉత్సవాల్లో భాగంగా మండపాలు ఏర్పాటు చేసుకునే వారు ముందస్తుగానే పోలీసుల అనుమతి తీసుకోవా లన్నారు.ఉత్సవాల నిర్వాహకులు ఏర్పాటుచేసే మండపాలు రోడ్డుపైన,ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేయరాదని సూచించారు. ప్రైవేటు,ప్రభుత్వ స్థలల్లో మండపాలు ఏర్పాటు చేస్తే అనుమతి పత్రం జత చేయాలన్నారు.డీజేలు నిషేధించామని తెలిపారు.నిమజ్జనం రోజు వాహనాలను డ్రైవర్లు మద్యం సేవించి నడపకూడదన్నారు. నిమజ్జనానికి సముద్ర తీరంలో అన్ని ఏర్పాట్లు,గస్తీ ఏర్పాటు చేశామని తెలిపిన సిఐ హుస్సేన్ భాష మద్యం మత్తులో వాహనాలు నడిపితే అరెస్టులు తప్పవని హెచ్చరించారు. అనుమతులు లేకుండా మండపాల ఏర్పాటు,మండపాల వద్ద అసాంఘిక కార్యక్రమాలు జరిగితే సంబంధిత ఉత్సవ కమిటీ నిర్వాహకులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఆయనతోపాటు స్థానిక ఎస్ఐ చిన్న బలరామయ్య ఉన్నారు.

## ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్



మరియు ఏపీ ఎన్జీవోలు సంయుక్తంగా సమస్యల పరిష్కారం కొరకు గూడూరు డిపో గేటు దగ్గర గేటు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఏ.పీ.ఎన్జీవో అధ్యక్షులు శ్రావణ్, ఏ.పీ.ఎన్జీవో సెక్రటరీ తనూజ్, మరియు ఎన్.ఎం.యూ.ఏ రీజనల్ వైస్ ప్రెసిడెంట్ వెంకయ్య, ఎన్.ఎం.యు.ఏ రీజనల్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రావణ్ డిపో చైర్మన్ భాష డిపో అధ్యక్షులు ప్రవీణ్, డిపో కార్యదర్శి శ్రీనివాసులు, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ మరియు పోలయ్య, రమేష్, రఘు, సుధాకర్, శేఖర్, ప్రభాకర్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయాల్లో జనసేన నాయకుడు

**గూడూరు, మేజర్‌న్యూస్:** దుకాణం గొడవ నేపథ్యంలో దుకాణదారున్ని ఇబ్బంది పెట్టాలని షాపులో గంజాయి పొట్లాలు ఉంచిన నయీమ్‌ను అరెస్టు చేసినట్లు డిఎస్పి గీతా కుమారి తెలిపారు. మంగళవారం కార్యాలయంలో డిఎస్పి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాకుమారి మాట్లాడుతూ గూడూరు డివిజన్ పరిధిలో గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల గూడూరు వన్‌టౌన్‌కు చెందిన ఇద్దరు యువకులు గంజాయి విక్రయిస్తుండగా వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా హాస్పిటల్ రోడ్డులో ఒక మందుల దుకాణం గొడవ నేపథ్యంలో దుకాణంలో ఉన్నటువంటి వ్యక్తిని ఇబ్బంది పెట్టాలని ఉద్దేశపూర్వకంగా జనసేన నాయకుడు నయీమ్ 600 గ్రాముల గంజాయి పొట్లాలను యజమానికి తెలియకుండా దుకాణంలో ఉంచి గంజాయి మెడికల్ షాప్ లో విక్రయిస్తున్నట్లు ప్రచారం చేశారన్నారు. గూడూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించిన అనంతరం నయీమ్ ఉద్దేశపూర్వకంగా చేశారని




రుజువైందని అతనిని అదుపులోకి తీసుకొని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గూడూరు డివిజన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్న, సేవిస్తున్న పోలీసులకు సమాచారం అందించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పద్మావతిలో ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి డిగ్రీ, పీజీ కళాశాల ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్ అని ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ తెలియజేశారు. మంగళవారం యాంటీ ర్యాగింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ అనే మాట కళాశాల ఆవరణలో వినిపించదన్నారు. విద్యార్థినులు స్నేహ భావంతో, ఒక కుటుంబంగా కలిసిమెలిసి విద్యనభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థినుల చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ కే వసుధ, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ లక్ష్మీ సంధ్య, డాక్టర్ కృష్ణవేణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎస్పీడబ్ల్యులో ఘనంగా యువజనోత్సవం

పద్మావతి డిగ్రీ, పీజీ కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా' సమాజ సుస్థిరాభివృద్ధిలో యువత పాత్ర' అనే అంశంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరుమల నారాయణమ్మ మాట్లాడుతూ యువత క్రమశిక్షణను, నిబద్ధతను కలిగి అన్ని రంగాలలో రాణించాలన్నారు. నవ సమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికి యువత భాగస్వామ్యం అత్యంత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో వర్సిటీ అధ్యాపకులు మహేంద్రనాథ్, రెడ్ క్రాస్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ట్రాన్స్ఫార్మర్ల దొంగల ముఠా అరెస్ట్

**- 38కి పైగా ట్రాన్స్‌ఫార్మర్లలలో చోరీ - నాలుగు మండలాల్లో 8 కేసులు నమోదు**
**- దొంగల నుంచి రాగి, అల్యూమినియం తీగలు,అశోక్ లేలాండ్ వ్యాన్ స్వాధీనం - వాకాడు సిఐ హుస్సేన్ భాషా వెల్లడి**

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి రాగి తీగలను అమ్ముకుంటున్న దొంగల ముఠాను చిట్టమూరు పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు.నిందితుల నుంచి 175 కిలోల రాగి కాయిల్స్,338 కిలోల అల్యూమినియం వైర్లను,ఒక వ్యాన్ ను స్వాధీనం చేసుకున్నారు.8 కేసుల్లో ఏకంగా 38కి పైగా ట్రాన్స్‌ఫార్మర్లను ఈ గ్యాంగ్ ధ్వంసం చేసి, దొంగతనాలకు పాల్పడుతూ రెండేండ్లుగా తప్పించుకు తిరుగుతున్న ఈ ముఠాను గూడూరు డిఎస్పి ఆధ్వర్యంలో, వాకాడు సీఐ పర్యవేక్షణలో, చిట్టమూరు ఎస్ఐ చిన్న బరరామయ్యకు అందిన సమాచారం మేరకు మంగళవారం మండల పరిధిలోని కలుగుర్తిపాడు వద్ద అనుమానాస్పదంగా వెళ్తున్న వాహనాన్ని చాకచక్యంగా పట్టుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వాకాడు సిఐ హుస్సేన్ భాష కేసు వివరాలను మంగళవారం మీడియాకు వెల్లడించారు. చిట్టమూరు మండలం ఆరూరుకు చెందిన గంగిపంగి వెంకటేష్,ఎర్రబెల్లి పోలయ్య, కంటేపల్లి కోటేశ్వరరావు, కంటేపల్లి సుబ్బయ్య,కంటే పల్లి గిరిబాబు నిందితులను అరెస్టు చేసి, వ్యాన్ సీజ్ చేసి కోర్టుకు హాజరపరచనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై చిన్న బాలరామయ్య,పోలీస్ సిబ్బంది ఉన్నారు.ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి కాయిల్స్,వైర్లను చోరీచేసి అమ్ముకునే ముఠా అరెస్టు మండలంలో చర్చనీయాంశమైంది. పెద్ద ఎత్తున రైతులకు చెందిన ట్రాన్స్ఫార్మర్ల చోరీకి గురై లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లిన రైతాంగానికి ఎంతవరకు న్యాయం జరుగుతుందో అన్న విషయంపై కూడా చర్చనీయాంశమైంది.

## ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన జడ్పీ సీఈఓ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జిల్లా జడ్పీ సీఈవో రవికుమార్



నాయుడు మంగళవారం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎంపీడీవోను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ పురుషోత్తం, సిబ్బంది పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలపై ఉచిత అవగాన సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎమ్మార్ పల్లి సర్కిల్ వద్దగల కౌటిల్య ఇన్స్టిట్యూట్లో పర్సనాలిటీ డెవలప్మెంట్, పోటీపరీక్షలపై యువతకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహంచనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు యండమూరి వీరేంద్రనాథ్ హాజరు కానున్నట్లు తెలియజేశారు. ఇంటర్ నుంచి యూజీ, పీజీ చదివే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌తో పాటు మరిన్ని విరాలకు 9698123456, 0877-2222212 నంబర్ల నందు సంప్రదించాలని కోరారు.

## చిత్తూరు కోర్టుకు హాజురైన టీడీపీ నాయకులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు మంగళవారం చిత్తూరు కోర్టుకు హాజరయ్యారు. ప్రతిపక్ష నేత హెూదాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రామకుప్పం మండలం కొల్లుపల్లిలో పర్యటించినప్పుడు చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో టిడిపి నేతలపై వివిధ కేసులు నమోదయ్యాయి. కుప్పం నియోజకవర్గ టిడిపి నాయకులు మాట్లాడుతూ త్వరలో తమకు న్యాయం జరుగుతుందన్న దృఢ సంకల్పం వ్యక్తపరిచారు.



# దేశభక్తిని చాటేందుకు యువత కృషి చేయాలి

## వెయ్యి అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ అభినందనీయం

### కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** యువత దేశభక్తిని చాటాలని, దేశాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ, ఎస్వీయూ, టూరిజం శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మహతి ఆడిటోరియం నుంచి వర్సిటీ స్టేడియం వరకు వే ఫౌండేషన్ సంస్థ అందించిన వెయ్యి అడుగుల భారీ జాతీయజెండాతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఆయన కమిషనర్ మౌర్యతో కలిసి ప్రారంభించారు.



అనంతరం ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ హర్‌ఘర్ తిరంగ్‌లో భాగంగా రెండు వారాల పాటు స్వాతంత్ర దినోత్సవ వేడుగలు జరుపుకోవాలన్నారు. ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలని పిలుపు నిచ్చారు. తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని, 2050 నాటికి మొదటి స్థానానికి చేరుకోవడానికి యువత కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ గతంలో కేవలం ఆఫీసులు, సంస్థల్లో మాత్రమే జెండా ఎగురవేసేవారని, ఇప్పుడు ప్రతి ఇంట్లో జెండా ఎగురవేసేలా ప్రోత్సహించడానికి రెండు వారాల కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. సెల్ఫీ పాయింటీ వద్ద సెల్ఫీ దిగి అప్లోడ్ చేస్తే సర్టిఫికెట్ ఇస్తారని, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశభక్తిని ఒక రోజుకే పరిమితం చేయకుండా, ప్రతిరోజూ మన పనుల్లో ఆ స్ఫూర్తి కనిపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, టూరిజం ఆర్డీ రమణప్రసాద్, జిల్లా టూరిజం అధికారి జనార్ధన్, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సారథ్యం ర్యాలీ

## శ్రీకాళహస్తి నుండి ఘన స్వాగతం - బీజేపీ నేత కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సారథ్యం సభకు శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి బిజెపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్.మాధవ్ తిరుపతి జిల్లా పర్యటనలో విచ్చేసిన సందర్భంగా శ్రీకాళహస్తి నియోజవర్గం నుంచి బిజెపి రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మండలాలు నుంచి తరలివచ్చి రాష్ట్ర అధ్యక్షులు పార్టీ జెండా పట్టుకొని, టీ షర్టులు ధరించి, కోలాటాలు నడుమ జై బీజేపీ జై జై బీజేపీ, భారత్ మాతాకీ జై, నరేంద్రమోదీ నాయకత్వం వర్ధిల్లాలి అని కార్యకర్తలు, నాయకులు నినాదాలు చేస్తూ హోరెత్తించారు. మాధవ్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో అన్ని నియోజకవర్గంలో మండల కమిటీ, బూత్ కమిటీ, శక్తి కేంద్రాలు వేసి, నాయకులు, కార్యకర్తలతో బిజెపి నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పీఎం విశ్వకర్మ, పీఎం ఆవాస్ యోజన, ఇంకా ఎన్నో పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం కోసం కృషి చేశారు.





# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులతో ఎమ్మెల్యే ఆరణి భేటి

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** బిజేపి అధ్యక్షులుగా ఎన్నికైయ్యాక తొలిసారి తిరుపతి జిల్లా పర్యటనకు వచ్చిన పివిఎన్ మాధవ్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా మంగళవారం ఉదయం కలిసి దుశ్శాలవతో సత్కరించారు. పార్టీ అధ్యక్షులుగా తనదైన ముద్ర వేయాలని మాధవ్‌కు శుభాకాంక్షలు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎమ్మెల్యే బిజేపి శ్రేణుల పట్ల కలుపుగోలుగా ఉంటున్నారని మాధవ్ కీతాభిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బిజేపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, వరప్రసాద్, పుష్పలత, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివసాయి యోగ సెంటర్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రం గుమ్మడిపూడి కైరాలి యోగ విద్యాపీఠం వారు నిర్వహించిన యోగా కాంపిటీషన్‌లో శ్రీకాళహస్తి శివసాయి యోగ సెంటర్ అభ్యాసకురాలు ఆయిలం సుజాత తన వద్ద విద్యాభ్యాసం నేర్చుకునే విద్యార్థిని విద్యార్థులతో కాంపిటీషన్ లో పాల్గొన్నారు. ఇందులో 14 మంది విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్ మెడల్ మొదటి, ద్వితీయ స్థానాలు సాధించగా 45-55 మధ్య వయసు గల యోగ కాంబినేషన్‌లో సోంపల్లి శేఖర్‌నాయుడు అనే యోగ అభ్యాసకుడు ద్వితీయ స్థానాన్ని సాధించాడు. శ్రీకాళహస్తి శివ సాయి యోగా టీచర్ ఆయిలంసుజాత మాట్లాడుతూ తమిళనాడు గుమ్మడిపూడి నందు కైరాలి యోగ విద్యాపీఠం వారు నిర్వహించిన.. యోగ కాంపిటీషన్లో తన వద్ద యోగ నేర్చుకునే 14 మంది విద్యార్థినీ విద్యార్థులను 45, 55 సంవత్సరాలు వయసుగల యోగ కాంపిటేషన్



లో సోమపల్లి శేఖర్ అనే తన వద్ద యోగా నేర్చుకునే అతనికి ద్వితీయ బహుమతి రావడం, తన శిష్యులు 14మంది పాల్గొంటే 14 మందికి వివిధ యోగ కాంపిటీషన్లో పాల్గొని ప్రథమ ద్వితీయ స్థానాలు గెలుచుకొని 14మంది గోల్డ్‌మెడల్ సాధించుకోవడం, తనకు యోగచరణి అనే అవార్డును కైరాలియోగ పీఠం వారు తమకు అందజేయడం సంతోషంగా ఉందంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రస్థాయిలో నిర్వహించే నేషనల్ యోగాసన భారత్ కాంపిటీషన్లో రాష్ట్రంలో తాను ఒక్కరి సెలెక్ట్ కావడం ఆనందంగా ఉందని, రాష్ట్ర స్థాయిలో జరిగే ఈ కాంపిటేషన్ నందు గెలుపొంది నేషనల్ స్థాయికి వెళ్లడానికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు.

# గోకులం షెడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** గోకులం షెడ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ డ్వామా పిడిని, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు గోకులం షెడ్ల నిర్మాణం పై డ్వామా పిడి, ఏపీవో, ఏపీడీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో క్షేత్రసాయి సిబ్బంది పనితీరుపై వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారాసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం వారం గోకులం షెడ్ల నిర్మాణ ప్రగతిపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలాలలో ఏన్ని



అభివృద్ధి పనులు పనులు ఆమోదించడం జరిగింది, ఎన్ని పనులు పూర్తి చేసాము, ల్లులు జనరేటర్ అయిందా లేదా, పశువుల షెడ్ల గోడల నిర్మాణం ఎంతవరకు వచ్చాయో తెలియజేయాలని డ్వామా పిడిని ఆదేశించారు. మార్కింగ్ చేసిన చోటపనులను వెంటనే ప్రారంభించాలని నాలుగు స్టేజీల్లో బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నిర్మాణాలు త్వరితగతినపూర్తయ్యేలా పనిచేయాలన్నారు. గోకులం షెడ్ల నిర్మాణంలో ఏపీడీలు, ఏపీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు మార్కింగ్ చేసిన వెంటనే పనులు ప్రారంభించేలా పూర్తి చేసిన వెంటనే బిల్లులు అప్లోడ్ చేసే విషయంలో కృషి చేయాలనిఆదేశించారు. 2025-26 ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఎన్ని గోకులం షెడ్లు మంజూరయినవని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పనుల్లో పురోగతి చూపేలా షెడ్ల పనులు పూర్తిగా గాని 10 రోజులలో బిల్లు అప్లోడ్ చేయాలన్నారు. కాంట్రాక్టర్లు ఏమైనాసమస్యలుఉంటేపరిష్కరించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏ పనులు అయితే జరిగాయో ఆ పనులు మాత్రమే ఆన్ లైన్ నందు అప్లోడ్ చేయాలన్నారు. తప్పుడు ఎంట్రీలను నమోదు చేయకుండా ఏవైతే జరిగాయో వాటిని ఆన్లైన్ నందు అప్లోడ్ చేయాలని ఏపీఓలు, ఏపీడివోలు, ఫీల్డ్ అసిస్టెంట్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి రవికుమార్, ఏపీఓలు, ఏపీడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ హౌసింగ్ గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

## నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ హౌసింగ్ గృహ నిర్మాణాల్లో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణం పురోగతిపై హౌసింగ్ అధికారులు, అమినిటీ కార్యదర్శులుతో సమీక్ష నిర్వహించారు. చిత్తూరు నగరపాలక పరిధిలో ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. వారం వారం నిర్దేశించిన లక్ష్యం మేరకు స్టేజ్ కన్వర్షన్ చూపించాలన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి పెండింగ్ పనులు పూర్తి చేయించాలన్నారు. లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి పనులు వేగవంతం చేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏఈ శ్రీధర్, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తాం

## ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని. చంద్రగిరి నియోజకవర్గాన్ని



అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే నా ప్రథమ లక్ష్యం అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మెగా డీఎస్సీపై తొలి సంతకం, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు, ఎన్టీఆర్ భరోసా పింఛను, యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలతో పాటుగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించ నున్నరని తెలిపారు. గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో జరిగిన తప్పిదాల వలన రాష్ట్రం అధోగతి పాలైంది. స్వార్థ రాజకీయాల కోసం చంద్రగిరి మండలం అభివృద్ధి నోచుకోలేదు. మండలం లోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి, జూట్ బ్యాగ్ ట్రైనెగ్, టైలరింగ్ వంటి శిక్షణ ఇచ్చి శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందించామన్నారు. చంద్రగిరి మండలం పరిధిలో అన్నదాత సుఖీభవ పథకంలో 4504 రైతులకు సుమారు 2కోట్ల 94 లక్షల రూపాయలు మంజూరు చేశారన్నారు. కల్‌రోడ్‌పల్లి, ఎం.కొంగరవారి పల్లి పంచాయతీలలో సుమారు 90% ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేసామన్నారు . కొన్ని అనివార్య కారణాలవలన కొంతమందికి పథకాలు అందలేదు. అందని వారి యొక్క సమస్యను అధికారుల వద్దుకు తీసుకువెళ్లితే సమస్య పరిష్కారం చూపుతారని ప్రజలకు తెలిపిన ఎమ్మెల్యే. అనంతరం కల్ రోడ్ పల్లి, ఎం.కొంగరవారిపల్లి పంచాయతీలోని సమస్యలను అర్జిల రూపంలో తీసుకొని మరికొన్ని సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే స్థానిక ప్రజలు తెలిపిన సమస్యలు రేషన్, ఫించను, ఇంటి పట్టాలు, భూసమస్యలను, వాటర్ ట్యాంక్, డ్రైనేజ్ ఇతర ప్రధాన సమస్యలుగా గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగాపై అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గంగజాతర

## జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రేణిగుంటలో మంగళవారం ఘనంగా గంగమ్మ జాతర వేడుకలు న నిర్వహించారు. గంగమ్మ ఆలయ ధర్మకర్త కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఆలయం ప్రాంగణంలో మహిళలు పొంగ్గళ్ళు పెట్టుకొని మొక్కులు తీర్చుకున్నారు. జాతరకు విచ్చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి ఆలయం ధర్మకర్త సోలా మల్లికార్జున్ రెడ్డి, కమిటీ సభ్యులు, పూజారి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తరపున గంగమ్మకు పట్టువస్త్రాలు సమర్పించారు. వీరికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఏడాదికి ఒకసారి ఘనంగా అంగరంగ వైభవంగా జరిగే గంగా జాతర గంగమ్మ దర్శనాన్ని చేసుకుని, రాష్ట్రాన్ని గంగమ్మ చల్లంగా చూడాలని, ప్రజలంతా సంతోషం గా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు, ఆలయానికి ఎలాంటి అవసరాలు ఉన్న ఆలయ అభివృద్ధి పనులకు ప్రభుత్వం తరపున తన తరపున ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని తెలిపారు. ఆలయ ధర్మకర్త కమిటీ మెంబర్లు భక్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు, రేణిగుంట మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, టిడిపి నాయకులు రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు ఎంజి రెడ్డి పలువురు నాయకులు జాతరలో పాల్గొన్నారు.





# ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వైద్యారోగ్య శాఖకార్యాలయ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారి వారి ఆధ్వర్యంలో మంగళవారం ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ ప్రారంభించి మహమ్మారి హెచ్ఐవి ఎయిడ్స్‌పై మాధకద్రవ్య వ్యసనాలపై యువతకు అవగాహన నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డాక్టర్ బాలకృష్ణ నాయక్ ర్యాలీలో పాల్గొని, కాంపెయిన్ యొక్క పోస్టర్ లను ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తిరుపతి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ హెచ్ఐవిపై ప్రతి ఒక్కరికి అవగాహన కావాలని వారి పట్ల ఎలాంటి వివక్షత చూపరాదని చెప్పడం జరిగిం. క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ కోటి రెడ్డి మాట్లాడుతూ యువతకి హెచ్ఐవి/ఎయిడ్స్ మత్తు పదార్థాలకు బానిసలై సన్నిహితులతో కసి సిగరెట్టు, మందుకు అలవాటై, అలా గంజాయి వరకు కూడా వ్యసనాలకు బానిసలై జీవితం విచ్ఛిన్నం చేసుకుంటున్నారు. యువతకు హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహనతో పాటు ప్రతి కాలేజీలో కూడా కౌన్సింగ్ కార్యక్రమలు నిర్వహించడం చాలా మంచిదని, హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ చట్టం 2017 యాక్ట్ గూర్చి క్లుప్తంగా వివరించారు. ఈ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ కార్యక్రమంలో బాగంగా జిల్లా వైద్య శాఖ కార్యాలయం నుండి స్విమ్స్ సర్కిల్ వరకు ర్యాలీకి నిర్వహించటం జరిగిం. ర్యాలీలో మెడికల్ సిబ్బం, యువత, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, స్వచ్ఛంద సేవ సంస్థల సిబ్బంది, లింక్ వర్కర్ స్కీం సిబ్బంది, పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఇంకా డాక్టర్ శ్రీనివాసరావ్ ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** అలిపిరి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కామరాజు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈయన గతంలో తిరుపతి జిల్లా పోలీస్ అసోసియేషన్ కోశాధికారిగా కూడా పనిచేశారు. ఆయన మృతిపట్ల పోలీస్ సంఘం నాయకులతో పాటు పోలీస్ అధికారులు, పోలీసులు సంతాపం తెలిపారు.

# మారుతున్న వాతావరణ పరిస్థితులకు ఆధారంగా వ్యవసాయం... రైతుకు ఆదాయం

## జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు

**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** బాలయ్య పల్లి మండలం బాలయ్య పల్లి గ్రామమునందు పీఎం ఆర్కేవివై పథకం కింద జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారిచే రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు మాట్లాడుతూ రైతుల ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితులకు ఆధారంగా సాగు చేసుకోవాలని వర్షపాతాన్ని ఆధారంగా పంటలు వేసుకోవాలని ఇలా ఒకే పంటను పలుమార్లు పండించడం ద్వారా భూమి ఆరోగ్యంతో పాటు ఆధార రైతుకు ఆదాయం తగ్గుతుందని పలు పంటల సాగులు చేస్తూ వాతావరణ పరిస్థితులు ఆధారంగా సాగు చేసినట్లయితే ఆదాయం పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలయ్యపల్లి మండల వ్యవసాయ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ప్రస్తుతం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి మరియు పంటల బీమా పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆర్.లలిత, జిల్లా వనరుల కేంద్రం ఏఈఓ రవిప్రసాద్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఉద్యోగులకు వెంటనే డీఏలను విడుదల చేయాలి

## జిల్లాలో అన్ని డిపోల ఎదుట ఎన్ఎంయూ ఆధ్వర్యంలో ధర్నా

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ ఉద్యోగులకు నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టితే ఊరుకునేది లేదని నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా కార్యదర్శి బిఎస్ బాబు తెలిపారు. ప్రజా రవాణా శాఖలోని ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం జిల్లావ్యాప్తంగా అన్ని ఆర్టీసీ డిపోల ఎదుట ఎంఎంయు ఆధ్వర్యంలో ఉద్యోగులు ధర్నాలు నిర్వహించారు. మంగళం డిపో ఎదుట నిర్వహించిన ధర్నాకు జిల్లా కార్యదర్శి బిఎస్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎన్నో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న పదోన్నతులను వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజారవాణా శాఖలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని, వేతన సవరణ ఇప్పటికే రెండు సంవత్సరాలు పూర్తయినందున వెంటనే ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ డిపో తరలించడాన్ని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేయాలని, నాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలని, ఎలక్ట్రిక్ బస్సులను స్వయంగా ప్రభుత్వం ద్వారానే లేదా ప్రజా రవాణా శాఖ ద్వారా కొనుగోలు చేసి నడపాలన్నారు. గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై చర్చించి వెంటనే అధికారులు పరిష్కారం చూపాలని ఆయన కోరారు. రిటైర్డ్ ఆర్టిసి ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సుల్లో ప్రయాణించేందుకు అనుమతించాలని కోరారు. ధర్నాలో జిల్లా ప్రచార కార్యదర్శి తాళ్ల మోహన్, డిపో చీఫ్ అడ్వైజర్ శోభన్ బాబు, డిపో చైర్మన్ ఎంఆర్ చంద్ర, డిపో అధ్యక్షులు ఆర్ఎం రెడ్డి సెక్రటరీ ఎమ్మెస్ నాయక్, గ్యారేజీ అధ్యక్షులు దేవరాజులు పాల్గొన్నారు.





## 79వ స్వాతంత్ర దినోత్సవ పరేడ్ శిక్షణకు ఎంపికైన కెవిబిపురం కేజీబీవీ విద్యార్థినులు

**కెవిబి పురం మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారి, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డిస్ట్రిక్ట్ చీఫ్ కమిషనర్ కెవిఎన్ కుమార్ ఆదేశాల మేరకు ఏఎస్ఓసి ఎన్ కోటేశ్వరరావు, గైడ్ కెప్టెన్ సతీసావిత్రి ఆధ్వర్యంలో తిరుపతిలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరుగుతున్న 79 వ స్వాతంత్ర దినోత్సవ పెరేడ్ శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న కేజీవీబీ పాఠశాల, కెవిబి పురం మండలానికి చెందిన గైడ్స్. ఈ సందర్భంగా గైడ్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్, భారత్ గౌడ్స్ అండ్ గర్ల్స్ జాయింట్ సెక్రెటరీ పుష్ప మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాల కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థినులు స్కౌట్స్ అండ్ గైడ్ ద్వారా మంచి నైపుణ్యాలను, క్రమశిక్షణను అలవర్చుకుంటున్నారని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ సుకన్య మాట్లాడుతూ జిల్లా స్థాయి కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొనడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. తిరుపతి జిల్లా పెరేడ్ శిక్షణలో ఎంపికైనటువంటి స్కౌట్స్ అండ్ గైడ్ విద్యార్థినులకు కెవి బి పురం మండల విద్యాశాఖ అధికారి వారు టి లక్ష్మీపతి, ఆర్ రవికుమార్ విద్యార్థులను, కేజీవీబీ ఉపాధ్యాయుల బృందాలను అభినందించారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకి కమిషనర్‌కు ఆహ్వానం



**కుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులుతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుప్పం ప్యాలెస్ రోడ్ లోని జమీందార్ బంగళా వద్ద ఆగస్టు 16 వ తేదీ నుండి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రారంభమై 21 వ తేదీన ఊరు ఎరిగింపు కార్యక్రమం నకు సంబంధించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలను మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కుప్పం కమిషనర్ శ్రీనివాసరావు, కుప్పం జనసేన ఇంచార్జీ నరేష్ కి, ఉత్సవ కమిటీ సభ్యులందరూ కలసి ముఖ్య అతిథిగా విచ్చేయమని ఆయనను ఆహ్వానించారు.(16 వ తేదీ కృష్ణాష్టమి వేడుకలు 5 రోజులు పాటు ఉంటుంది చివరిగా 21 వ తేదీ మధ్యాహ్నం 1 గంటలకు ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది) అని తెలిపారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి – ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ అధ్యక్షులు, సభ్యులు కృష్ణ, ప్రకాష్, కృష్ణారెడ్డి, శరవణ, రాజ్ కుమార్, కృష్ణమూర్తి, ఇందిరా, వెంకటలక్ష్మి, పూజ, మైత్రి లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జలకి కృతజ్ఞతలు తెలిపిన పిఎసిఎస్ చైర్మన్లు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజక వర్గం వివిధ మండలాలు పిఎసిఎస్ చైర్మన్లు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సదవకాశం కల్పించినందుకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యేని దుషలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపి రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు పాటు పడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల అగచాట్లు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** యూరియా కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. మండల



వ్యాప్తంగా వరి నాట్లను రైతులు వేసే క్రమంలో ఉన్నారు. ఇందులో భాగంగా యూరియాకు ప్రాధా న్యత పెరిగింది. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉన్నప్పటికీ ఒక బస్తా కూడా దక్కలేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి రైతులకు యూరియాను సరఫరా చేయాలని వారు కోరుతున్నారు. పట్టణంలోని పలు ఎరువుల దుకా ణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## డీఎస్సీ ఫలితాల్లో నారాయణ కోచింగ్ ప్రభంజనం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** గాంధీ రోడ్డులోని నారాయణ కోచింగ్ సెంటర్‌లో అభ్యర్థులు సోమవారం విడుదల చేసిన డిఎస్సీ ఫలితాలలో జిల్లాలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు డైరెక్టర్ కే.నారాయణ తెలిపారు. ఎసీటీ విభాగంలో ఎం ఉషారాణి 100 మార్కులకు 94.62 సాధించగా, స్కూల్ అసిస్టెంట్ విభాగంలో కే మహేష్ బాబు 83.69 మార్కులు, దేవరాజులు గణితంలో 81 మార్కులు, బయాలజీలో ప్రవీణ్ 80.97 మార్కులు సాధించారని తెలియజేశారు. జిల్లాలో 70శాతం నారాయణ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ఉపాధ్యాయులుగా ఎంపికకాబోతున్నారని చెప్పారు. అభ్యర్థుల విజయానికి సహకరించిన ఫ్యాకల్టీలకు, విద్యార్థులు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల సమాచారం కొరకు 8978485559 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# సీఎం చంద్రబాబు చిత్రపటాన్ని పల్లకిలో ఊరేగింపు

- ఉచిత విద్యుత్‌పై నాయీ బ్రాహ్మణుల కృతజ్ఞత
- శాంతారాం పార్టీ కోసం చేసిన సేవలను సి.ఎం గుర్తించి టిటిడి బోర్డు సభ్యుడిగా తగు స్థానం
- ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్,ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు శుభవార్త చెప్పింది. పట్టణంలోని బస్టాండు కూడలిలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణల సాధికారిక సమితి అధ్యక్షులు, టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వం బీసీలకు అండగా నిలుస్తూ దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణుల వేతనాలు రూ. 25 వేలకు పెంపు, సెలూన్లకు జీవోనంబర్ 15 ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ప్రతి దేవాలయాల్లో ఒక నాయీ బ్రాహ్మణుడికి బోర్డు మెంబర్‌గా అవకాశం కలిపించి ప్రకటించిన సందర్భంగా మంగళవారం సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం విచ్చేసి ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి బీసీలకు నాయి బ్రాహ్మణులకు తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నాయీ బ్రాహ్మణులకు సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని విప్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పేర్కొన్నారు. అనంతరం పట్టణంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణులు సీఎం చంద్రబాబు చిత్రపటాన్ని పల్లకిలో ఊరేగించారు. అనంతరం బస్టాండు లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట మేరకు సీఎం నాయీ బ్రాహ్మణులు నిర్వహించుకునే సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో నాయి బ్రాహ్మణులకు ప్రతినెల దాదాపు 2000 రూపాయలు విద్యుత్ భారం తగ్గుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, కడ సభ్యులు రాజ్ కుమార్,డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు, జనసేన నేత నరేష్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కన్వీనర్ ఆర్ చంద్రశేఖర్,రామకుప్పం టిడిపి అధ్యక్షుడు ఆనంద రెడ్డి. కుప్పం నియోజకవర్గ నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు జ్యోతిశ్వర్, నాలుగు మండలాల నాయి బ్రాహ్మణ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## భార్గవి యుఎస్ఏ పర్యటన స్ఫూర్తిదాయకం

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** యూఎస్ఏలో భారతీయ సంస్కృ



తిని ప్రతిబింబించి దేశానికి గర్వకారంగా నిలిచిన భార్గవి పలువురు విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని విసి ఉమ తెలిపారు. శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో మాయ విద్యను జరుగుతున్న భార్గవి యూఎస్ఏలో ఐదు వారాలు జాన్ మెక్‌కెయిన్ స్టడీ ఆఫ్ యునైటెడ్ స్టేట్స్ ఇన్‌స్టిట్యూట్స్ కార్యక్రమంలో పాల్గొన్న అభినందనీయమని కొనియాడారు. పర్యటనలో భాగంగా విభిన్న న్యాయ వ్యవస్థలు, నాయకత్వ శైలులు, సుపరిపాలన, సంస్కృతులను ఆమె బహిర్గతం చేయడం ద్వారా ప్రపంచ పౌరసత్వం బలమైన భావాన్ని అభివృద్ధి చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతదేశం, దక్షిణ కొరియా, శ్రీలంక, మలేషియా, బోస్నియా, హెర్జెగోవినా, జాంబియా, కజకిస్తాన్ నుండి 19 మంది పాల్గొన్నారన్నారు. భార్గవి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తనలో ఎంపిక చేయడం పట్ల పబ్లిక్ డిప్లొమసీ ఆఫీసర్ ఎంఎస్ ఎమిలియా స్మిత్, హైదరా బాద్‌లోని యుఎస్ కాన్సు లేట్ జనరల్ నుండి పబ్లిక్ ఎంగేజ్‌మెంట్ స్పెషలిస్ట్ సెంథిల్ కుమా ర్‌కు ఆమె ఎంతో కృతజ్ఞతలు తెలిపారు. భార్గవిని అభినందించిన వారిలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని, డీన్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, అసోసియేట్ డీన్ మద్దతు ఇచ్చినందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. న్యాయ విభాగం హెడ్, ఫ్యాకల్టీ సభ్యుల ప్రోత్సాహానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



### ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ పార్వతి హెచ్చరించారు. మండలంలోని పెద్ద కొండా మరి రెవిన్యూ గ్రామానికి సంబంధించిన 922/ఎ సర్వే నెంబర్ నందు గల సుమారు రెండు ఎకరాల భూమిలో దురాక్రమణ చేసి చెట్లు నాటుతుండగా వారిని అడ్డుకొని చెట్లను కార్యాలయం వద్దకు తీసుకొచ్చారు. ప్రభుత్వ భూమిలో ఎలాం టి దురాక్రమణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన శిక్షలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని యువకుడి మృతదేహం

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్‌న్యూస్ :** ఏర్పేడు శ్రీకాళహస్తి రైల్వే లైన్ మధ్యలో స్కిమ్స్ కళాశాల సమీపంలో రైల్వే లైన్ పై (ఏర్పేడు వైపు వెళ్ళు లైన్ ) పై గుర్తు తెలియని యువకుడు సోమవారం రాత్రి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. గళ్ళ లుంగీ, చొక్కా ధరించిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రైలు కింద పూర్తిగా పడుకోవడం వల్ల శరీరం గుర్తుపట్టలేనంతగా చిద్రమైంది. రేణిగుంట రైల్వే %ాఅ% ధర్మేంద్ర రాజు ఆధ్వర్యంలో రైల్వే హెడ్ కానిస్టేబుల్ నరసింహులు గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలిసినవారు శ్రీకాళహస్తి రైల్వే పోలీసులను సంప్రదించాలని హెడ్ కానిస్టేబుల్ నరసింహులు కోరారు శవం బాగా నుజ్జు, నుజ్జుఅవడం జరిగింది. పోలీసులు కేసు విచారణ చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డికి వైకాపా నేతల శ్రద్ధాంజలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచు రెడ్డి అనారోగ్యంతో కన్నుమూశారు. వారి పార్థివ దేహానికి ఉమ్మడి చిత్తూరు జిల్లా వెకాపా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం కళత్తూర్ నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధగుంట సుధాకర్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్, యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆర్కార్డ్ ముత్తు,కంట ఉదయ్ కుమార్,మాజీ దేవస్థానం బోర్డు మెంబర్స్ మున్న రాయల్,బుల్లెట్ జయశ్యామ్ రాయల్, అంజురు రాజశేఖర్, అంజూరు లక్ష్మణ్, గిరిబాబు, బాబ్జీ రెడ్డి, వేణు రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

**నగరి, మేజర్‌న్యూస్:** ఆశా కార్మికులకు వయోపరిమితి 60నుంచి 62 కు పెంచుతూ ప్రసూతి సెలవులను 180 రోజులకు పెంచుతూ ఆశా కార్మికులు రిటైర్డ్ సందర్భంగా గ్రాజ్యుటిన్ ఇస్తామని సంబంధించి జీవో ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి



ధన్యవాదాలు. ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసీ అనుబంధం చిత్తూరు జిల్లా సమితి స్వాగతిస్తున్నది. ఆశా కార్యకర్తలకు నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోదండయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామరై డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వము వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆశా కార్మికులు ఏఎన్ఎం చేసిన వారిని డైరెక్టుగా ఏ ఎన్ఎం మోట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఏదేమైనా కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోదండయ్య ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందా మరి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఉషారాణి ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వేలన్ యేసయ్య ముత్తు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు విజయలక్ష్మి వెంకటమ్మ జాయిస్ అన్నపూర్ణ సెల్వి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్వీ జూలో ఘనంగా ఏనుగుల దినోత్సవం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** మంగళవారం ఏనుగుల దినోత్సవం పురస్కరించుకుని స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల (ఎస్వి జూ) నందు వేడుకలు తిరుపతి వెరిటాస్ సైనిక్ స్కూల్ విద్యార్థుల సక్రియ భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో ఏనుగుల పర్యావరణ,సాంస్కృతిక ప్రాధాన్యం,వాటి జనాభా తగ్గిపోవటానికి ఉన్న కారణాలు అలాగే వాటి సంరక్షణ,అత్యవసరతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఏనుగు టాస్క్ ఫోర్స్ యొక్క పాత్ర విధులు గురించి కూడా జ్యూస్ సిబ్బంది విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఏనుగులకు తాజా పండ్లు మరియు కూరగాయలను అందజేసి వన్యప్రాణుల పట్ల తమ ప్రేమా శ్రద్ధ కరుణను చాటారు. ఈ కార్యక్రమం జూ అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ నాగభూషణం, అసిస్టెంట్ క్యూరేటర్ జగదీష్, జూ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వాహనాల వేలం వాయిదా

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** నేడు పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ ఆవరణలో జరగాల్సిన ఎక్సైజ్ వాహనాల బహిరంగ వేలం వాయిదా పడినట్లు పెద్దపంజాణి ఎస్సై ధనంజయ రెడ్డి తెలిపారు. తర్వాత ఉన్నతాధికారుల ఆదేశం మేరకు తేదీని ఖరారు తెలియజేస్తామని ఎస్సై తెలిపారు.

## గంగమ్మ జాతరలో డ్రోన్ ద్వారా కెమెరాలతో నిఘా



**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట గంగమ్మ తల్లి జాతర సందర్భంగా, ప్రజలకు భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సహిద్దేశంతో రేణిగుంట పోలీస్ స్టేషన్ సి.ఐ జయచంద్ర ఆదేశాలమేరకు జాతరలో జనసంచారం నియంత్రణ కోసం డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెట్టడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకునే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా సీఐ మాట్లాడుతూ తిరుపతి అర్బన్ ఎస్పీ ఆదేశాలు మేరకు జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని గాంధీ నగర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాల వద్ద మంగళవారం ఉదయం మెప్మా సిఎంఎం బాబా ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నపిల్లల నుండి 19 సంవత్సరాల వరకు చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ మాటలను చప్పరించి మింగాలని తెలిపారు. అప్పుడు కడుపులో ఉన్న నులి పురుగులు చనిపోవడం జరుగుతుంది. అప్పుడు ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. పిల్లలు బయటికి వెళ్లి వచ్చినప్పుడు చేతులు కాళ్లు శుభ్రం చేసుకోవాలన్నారు. తప్పకుండా ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. అనంతరం గ్రూపు మహిళలు తో ర్యాలీ నిర్వహించారు.

## భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో లీలా మాధవి హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. భోజనంలో కొంతమేర నాణ్యత లోపించిందని పరిస్థితి ఇలాగే కొనసాగితే వేటు తప్పదని హెచ్చరించారు. వండిన విధానంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బండారుపల్లి గ్రామం బురదమయం పట్టించుకోని సచివాలయం సిబ్బంది



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామ పంచాయతీలో గత 40 రోజులుగా కడవీధి, నడివీధి, మిల్లి వీధి ఈ మూడు వీధులు నీళ్ల బురదమయంగా మారడం జరిగింది. పురుగులుతో మగ్గిన నీళ్ళల్లో స్కూల్ పిల్లలు, వృద్దులు ఈ మూడు వీధులజనాలు నానా అవస్థల్లో ఉంటే పంచాయతీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు అని గ్రామస్తులు తెలిపారు. సచివాలయం సిబ్బందికి తెలియజేస్తే వస్తాం, చేస్తాం అంటున్నారే గాని కనీసం ఈ వీధులు చూసిన పాపాన పోలేదు. గత కొద్దిరోజులుగా అంటువ్యాధులు ప్రబలుతున్న జ్వరాలతో బాధపడుతున్నారు. మా 3 వీధులు ప్రజలు గోడు విని ఎంపీడీవో, కలెక్టర్ స్పందించి దీనికి పరిష్కారం మార్గం చూపించి ఈ బురద నీళ్ల నుంచి మమ్మల్ని కాపాడాలని కోరారు. మా గోడు విని మా సమస్య పరిష్కరించాలని పై అధికారులను కోరారు.

## ఐలవ్ సూళ్లూరుపేట ఐకాన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నెలవల

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటకు అటు శ్రీహరికోట రాకెట్ కేంద్రానికి ముఖ ద్వారంగా, ఫ్లెమింగో పక్షులకు విడిదికి అనుకూలంగా ఉన్న పులికాట్ సరస్సు, అంతే కాకుండ సర్కిల్ లో ఉన్న మేరి మాత ఆలయం, అందరిని చల్లగా చూసే శ్రీ చెంగాళమ్మ అమ్మవారికి పుట్టినిల్లుగా ఉన్న సూళ్లూరుపేటని అందరికి గుర్తుకు వచ్చే విధంగా మున్సిపల్ కమీషనర్ కె.చిన్నయ్య ఆలోచన మేరకు సూళ్లూరుపేట హెూలీ క్రాస్ సమీపంలో నాలుగు రోడ్లు సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఐలవ్ సూళ్లూరుపేట పార్కను ప్రారంభోత్సవానికి మంగళవారం సూళ్లూరుపేట నియోజిక వర్గం మ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ విచ్చేసి ఆమె చేతుల మీదుగా ప్రారంబించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూళ్లూరుపేట మున్సిపాలిటీని అన్ని విదాలుగా అభివృద్ధికి నా వంతు కృషి చేసి పట్టణ ప్రాంతాన్ని సుందరవదనంగా తీర్చి దిద్దాలని తెలిపారు. అంతే కాకుండ సూళ్లూరుపేట పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన టౌన్‌గా అన్ని విధాల అభివృద్ధి చేస్తామని, కాళంగి నదికి ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డ్ ను పూర్తిగా తీసివేసి అక్కడ పట్టణ ప్రజలకు పార్కు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని మేము అన్ని విధాల అభివృద్ధి చేస్తుంటే మాపై నిందలు వేయడం సరికాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ ఛైర్మెన్ రబ్బల శ్రమంత రెడ్డి, తెదేపా నాయుకులు తిరు మూరు సుదాకర్ రెడ్డి, ఆకుతోట రమేష్, కొక్కు శంకరయ్య,ఎ.జి కిషోర్, పేరు మాలు, శ్రీధర్, పద్మ,జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## గంగమ్మ తల్లికి సారే సమర్పించిన ఎమ్మెల్సీ సిపాయి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట గంగ జాతర మంగళవారం అంగరంగ వైభవంగా సాగింది. కోరికలు తీర్చే గంగమ్మ తల్లి ఉత్సవంలో పాల్గొని భక్తులు తరించారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు నైవేద్యంగా పెట్టి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి సారే సమర్పించిన ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం. ముందుగా గంగ జాతర వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం గంగమ్మ తల్లికి సంప్రదాయబద్ధంగా అమ్మవారికి సారె సమర్పించారు. ఆయనకు ఆలయ ధర్మకర్త సోలా మల్లి కార్జున, సదాశివా రెడ్డి కమిటీ మెంబర్లు కేరళ డ్రమ్ములు మంగళ వాయిద్యాలతో బాణసంచా కాల్చి ఆలయ పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గంగ జాతరకు రావడం చాలా ఆనందకరమని జాతర నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్తకు మరియు కమిటీ మెంబర్లను అభినందించారు. అమ్మవారి గుడి దినదిన అభివృద్ధి చెందుతూ వస్తుందని మరింత అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అంటూ అమ్మవారి కృపకు రాష్ట్ర ప్రజలందరూ గంగమ్మ తల్లి ఆశీర్వాదం ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.



**భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ**

రేణిగుంటలో గంగమ్మ జాతర వేడుకల సందర్భంగా ఆలయ ధర్మకర్త సోలా మల్లికార్జున్‌రెడ్డి, కమిటీ సభ్యు లు జ్యోతి నారాయణ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణలో భక్తులకు అం బిల్లు, శీతల పానీయాలు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో బాయ్స్ బాలాజీ, మీసేవ తేజ, మిత్ర బృందం పాల్గొన్నారు.

## అనిశెట్టి రజిత మరణం తెలుగు సమాజాలకు తీరని లోటు



**పలమనేరు మేజర్‌న్యూస్:** ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక జాతీయ అధ్యక్షురాలు అనిశెట్టి రజిత సోమవారం రాత్రి వరంగ ల్‌లో గుండెపోటుతో మరణించారు. కవి, ఉద్య మోపజీవి, ప్రజాస్వామికవాది నిరంతర అధ్యయన శీలి అనిశెట్టి రజిత ఆకస్మిక మరణం తెలుగు సాహిత్యలోకానికి తీరని లోటని పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్.మాధవ్, కార్యదర్శులు డి.కుమార స్వామి రెడ్డి, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి.తులసీనాథం నాయుడు, పుష్ప, గ్రంథాలయ అధికారి హేమకుమార్ సంతాపం ఒక ప్రకటనలో తెలిపారు. రచయితలు దోర్నాదుల సిద్ధార్థ చంద్రశేఖరయ్య, సయ్యద్ మొహియుద్దీన్, గండికోట వారిజ,రెడ్డెమ్మ, వార్తకవి ప్రసన్న లక్ష్మి, మల్లిచెట్ల దేవేంద్ర తదితరులు అనిశెట్టి రజిత మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా యం.ఎస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు మలిశెట్టి శ్యాంప్రసాద్ కూడా సంతాపం తెలిపారు.

## చేతి వృత్తులకు చంద్రబాబు చేయూత

**- నాయీ బ్రాహ్మణ సంఘం నేత కోట చంద్రశేఖర్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** గత వైసిపి ప్రభుత్వ నిర్వాకం కారణంగా తీవ్రమైన నిర్లక్ష్యానికి గురై, సాంప్రదాయికంగా వంశ పారంపర్యంగా వస్తున్న కొన్ని కులవృత్తుల వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచాలన్న లక్ష్యంతో చంద్రబాబు నాయుడు చేతి వృత్తులు వారికి చేయూత అందిస్తున్నారని తెలుగుదేశం పార్టీ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు కోట చంద్రశేఖర్ పేర్కొన్నారు. చేతి వృత్తులుపై ఆధారపడి జీవించే వారు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు అవసరమైన ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఎన్డీయే కూటమి పెద్దలు నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు, సుధీర్ రెడ్డి చిత్రపటాలకు మంగళవారం స్థానిక పూసల వీధి కూడలిలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు పాలాభిషేకం చేశారు. ఆదరణ పథకం ద్వారా బీసీ సామాజికవర్గాల్లో చేతివృత్తులు వారి ఆర్థికాభివృద్ధి కోసం యంత్రాలు,పరికరాలు ఇచ్చి గతంలో టిడిపి ప్రభుత్వం అండగా నిలిచింది అని, కానీ జగన్ నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం ఆ పథకాన్ని దుర్మార్గంగా రద్దు చేసి బిసి లకు తీరని నష్టం కలిగించింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దశరధాచారి, వన్నియకులు క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం సింగిల్ విండో ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, రాఘవులు యాదవ్, సులేమాన్, బిసి విభాగం నాయకులు మణి, సంజాకుల మురళీకృష్ణ, బీమాల చంద్రబాబు వెంకటరమణ, రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు, అన్నవరపు గోపి, డి కృష్ణమూర్తి, ఆవులపాటి యుగంధర్, గంగలపూడి రమేష్, రఘు, సతీష్,శేఖర్,ముని వెంకయ్య, సుబ్రహ్మణ్యం, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగు నివారణ మాత్రలను నమిలి మింగాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పిల్లలకు నులి పురుగు నివారణ మాత్రలను నమిలి మింగించాలని రాష్ట్ర నోడల్ అధికారి పవన్ కోరారు. మండలంలో జాతీయ నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నోడల్ అధికారి వెదురుకుప్పం, పచ్చికాపలం, పాత గుంట పాఠశాలలోని విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలను అందజేశారు. జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవంలో భాగంగా పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 72 అంగన్వాడి కేంద్రాల్లో, 55 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మూడు ప్రైవేటు పాఠశాలలో, డిగ్రీ, జూనియర్, ఐటిఐ కళాశాలలోని విద్యార్థులకు ఆల్బెంజోల్ మాత్రలను ఆరోగ్య సిబ్బంది సమక్షంలో పంపిణీ చేశారు. 5140 మంది విద్యార్థులకు గాను 4900 మంది విద్యార్థులకు ఆల్బెంజోల్ మాత్రలను అందజేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ మధుసూదన్, ఎం పి హెచ్ ఎ పట్టుబాల కృష్ణారెడ్డి, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# శెట్టిపల్లి భూముల సమస్యకు త్వరలో పరిష్కారం... కలెక్టర్ హామీ

### శెట్టిపల్లి భూముల డిజైనింగ్, మ్యాపింగ్ పూర్తి చేసాం
### తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శెట్టిపల్లి భూముల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ వెంకటేస్వర్ వెల్లడించారు. మంగళవారం తిరుపతి తుడా కార్యాలయంలో శెట్టిపల్లి భూముల సమస్యలపై తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఇతర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ చర్చించారు. శెట్టిపల్లి భూముల రైతులు, ఫ్లాట్స్ కొనుగోలుదారులు జిల్లా కలెక్టర్ ను, తుడా చైర్మన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. శెట్టిపల్లి భూముల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని కలెక్టర్ తెలియజేశారు. శెట్టిపల్లి భూములపై ఇప్పటివరకు 60కి పైగా కేసులు నమోదయు న్నాయని అయినా కూడా ప్రజల ప్రయోజనం దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళుతున్నామని వివరించారు. తుడాచైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కూడా శెట్టిపల్లి భూముల పరిష్కారానికి అధిక ప్రాధాన్య తను ఇస్తున్నారని గుర్తు చేశారు. వీలైనంత త్వరగా రైతులకు, ఫ్లాట్ కొనుగోలుదారులకు భూములను అప్పగిస్తామన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పరిష్కారం కానీ శెట్టిపల్లి భూముల సమస్య తన మొదటి అజండగా తీసుకొని తాను తుడా ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రి తోను, జిల్లా ఇన్చార్జి మంత్రి తో చర్చించి ఒక కొలిక్కి తీసుకొచ్చామన్నారు. ఇప్పటికే భూములు మ్యాపింగ్, డిజైనింగ్ పూర్తి చేసామని కార్పొరేషన్ నుంచి తుడాకు ఈ శెట్టిపల్లి భూముల ఫైల్ బదిలీ అయిన వెంటనే ప్రభుత్వ అనుమతితో భూములను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.



# టీటీడీకి రెండు బ్యాటరీ బగ్గీలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** బెంగుళూరుకు చెంన చంద్రశేఖర్ అనే భక్తుడు మంగళ వారం టీటీడీకి రూ.11లక్షలు విలువైన రెండు బ్యాటరీ బగ్గీ వాహనాలను విరాళంగా అందించా రు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ముందు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి డిప్యూటీ ఈఓ లోకనాథం కు వాహన తాళాలు అందజేశారు.



## టీటీడీకి రూ.1.10 కోట్లు విరాళం

హైదరాబాద్‌కు చెందిన కాప్టన్ సర్వీసెస్ సంస్థ అధినేత కొడాలి శ్రీకాంత్ మంగళవారం ఉదయం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అంంచారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు.

## ఇకపై తిరుమలకు వచ్చే వాహనాలకు ఫాస్ట్ టాగ్ తప్పనిసరి

ఈ నూతన విధానం ఆగస్టు 15 నుండి అమలు. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వివిధ వాహనాల్లో చేరుకునే భక్తులకు మెరుగైన భద్రతా ప్రమాణాలు, అధిక రద్దీ నివారణ, పారదర్శక సేవలు అంంచే దృష్ట్యా ఆగస్టు 15వ తారీకు నుండి తిరుమలకు వెళ్లే వాహనాలకు ఫాస్ట్ టాగ్ తప్పనిసరి చేయడం జరిగింది. ఇకపై ఫాస్ట్ టాగ్ లేని వాహనాలను తిరుమలకు అనుమతించడం జరగదు. ఫాస్ట్ టాగ్ లేని వాహనదారుల సౌకర్యార్థం అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ఐసిఐసిఐ బ్యాంకు వారి సహకారంతో ఫాస్ట్ టాగ్ జారీ కేంద్రం ఏర్పాటు చేయడం కూడా జరిగిం. ఫాస్ట్ టాగ్ లేని వాహనదారులు ఇక్కడ అతి తక్కువ సమయంలో ఫాస్ట్ టాగ్ సౌకర్యాన్ని పొంన తరువాత మాత్రమే వారి వాహనాలను తిరుమలకు అనుమతిస్తారని మరొకసారి తెలియజేయడమైన భక్తులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని టీటీడీకి సహకరించాల్సింగా విజ్ఞప్తి చేయడమైన.

# గిరిజన హక్కుల పరిరక్షణకు పక్కా హామీ కావాలి

### మైనింగ్ బిల్లుపై ఎంపీ మద్దిల గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** మైనింగ్ రంగానికి సంబంధించిన ప్రధాన సవరణలతో కూడిన మైన్స్ అండ్ మినరల్స్ సవరణ బిల్లు-2025పై జరిగిన చర్చలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ బిల్లులోని కొన్ని అభివృద్ధి దిశగా తీసుకున్న చర్యలను స్వాగతించడంతో పాటు, కొన్ని లోపాలను హైలైట్ చేశారు. అయితే, ఈ బిల్లు గిరిజనుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణలు పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం చూపుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేసా చట్టం, అటవీ హక్కుల చట్టం, ఆర్టికల్ 338 ఏ(9) ప్రకారం గ్రామ సభల అనుమతి తప్పనిసరి అయినా, బిల్లులో వాటిని ప్రస్తావించకపోవడం బాధాకరం అన్నారు. నియంగిరి, సమతా కేసులలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులను బిల్లు విస్మరించడం ఆందోళన కలిగిస్తున్నదని ఆయన అన్నారు. నెల్లూరు జిల్లాలో అక్రమ మైనింగ్ కొనసాగుతుండగా, చట్టబద్ధంగా నడుస్తున్న మైన్స్‌ను మూసివేయడం వల్ల రాష్ట్రానికి వచ్చే ఆదాయం రూ.150కోట్ల నుంచి రూ.40 కోట్లకు పడిపోయిందని చెప్పారు. మూతపడిన మైన్స్ పారదర్శకంగా పునఃప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏపీ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ.9వేల కోట్ల నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్ల జారీ చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. దీనిలో ఆర్‌బీఐ డైరెక్ట్ డెబిట్ మాండేట్ కలిగి ఉండటం వల్ల, ప్రైవేట్ డెబెంచర్ ట్రస్టీ ద్వారా స్టేట్ కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నేరుగా నిధులు విత్ డ్రా చేసే అవకాశం ఉందని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(3) ఉల్లంఘనకు సమానమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం సంక్షోభంలోకి వెళ్లిపోయిందని, రాజకీయ కక్షసాధింపులకు రాష్ట్ర యంత్రాంగాన్ని దుర్వినియోగం పేర్కొన్నారు. తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల సందర్భంగ తనపై జరిగిన దాడిని, బెదిరింపులను, ఓటు హక్కు నుంచి తమను అడ్డుకోవడాన్ని ఆయన ప్రస్తావించారు. అలాగే సహచర మిథున్ రెడ్డి అరెస్టు కూడా రాజకీయంగా ప్రేరితమైన చర్యలలో భాగమేనని విమర్శించారు. చివరగా బిల్లులోని పాజిటివ్ అంశాలను అమలు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అవి రాజ్యాంగం, గిరిజన హక్కులు, ఆర్థిక పారదర్శకతను ఉల్లంఘించకుండా ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి మాధుర్యంగా ఉండాలే గానీ, అది న్యాయం, సమానత, ప్రజాస్వామ్యంపై దాడి అయ్యేలా ఉండకూడదని స్పష్టం చేస్తూ బిల్లుకి మద్దతు తెలిపారు.



# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన డాక్టర్ హరిప్రసాద్

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్‌ను రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మాధవ్‌కు కలంకారీ షాలోటూ ఘనంగా సత్కరించి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అభినందన తెలిపారు.




**జనం కోసమే సూర్య**

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
| --- | --- |


# నాయి బ్రాహ్మణ యువజన సేవా సంఘం జిల్లా అధ్యక్షుడి గా వెంకటేశు, ప్రధాన కార్యదర్శిగా రవి

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** నాయి బ్రాహ్మణ యువజన సేవా సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా మంగలి వెంకటేష్ ను నియమించినట్లు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం కన్వీనర్ సిబ్యాల సుధాకర్ తెలిపారు. ఈ మేరకు మంగళ వారం పత్రిలో వెంకటేష్‌కు నియామక పత్రాన్ని సిబ్యాల సుధాకర్ చేతులమీదుగా అందుకున్నారు. అలాగే నాయి బ్రాహ్మణ సేవా సంఘం యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా అత్యారపు రవిని నియమించినట్లు చెప్పారు. అనంతరం మీడియాతో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం కన్వీనర్ సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో నాయి బ్రాహ్మణ యువజన సేవా సంఘం కార్యవర్గాలను నియమించినట్లు చెప్పారు. మొదటి విడతగా రాయలసీమ జిల్లాలలోని యువజన కార్యవర్గాలతో పాటు నియోజకవర్గం కార్యవర్గాలను నియమించినట్లు చెప్పారు. రాష్ట్రంలో రోజురోజుకు అంతరించిపోతున్న నాయిబ్రాహ్మణ కులవృత్తిని కార్పొరేట్ సెలూన్ల చేతికి పోయితున్నాయి అనే ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని జిల్లాలలో కూటమి ప్రభుత్వం నేతృత్వంలో నాయి బ్రాహ్మణ యువతకు కులవృత్తిపై శిక్షణ కార్యక్రమాలను త్వరలో ప్రారంభించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేతివృత్తులకు ఆదరణ కల్పించాలన్న లక్ష్యంతో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నాయి బ్రాహ్మణ యువతకు కులవృత్తిపై శిక్షణ ఇచ్చేందుకు కావలసిన రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం 200 యూనిట్ల విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించి మాట నిలబెట్టుకున్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. తిరుపతిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సహకారంతో నాయి బ్రాహ్మణుల కు కులవృత్తులపై ఉండాలని ఇప్పించడం జరిగిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత విద్యుత్‌పై నాయి బ్రాహ్మణులకు ఎవరికైనా సందేహాలు ఉంటే నాసెల్ నెంబర్‌కు ఫోన్ చేస్తే మీ సందేహాలను నివృత్తి చేస్తానని సుధాకర్ పేర్కొన్నారు. సెల్ నెంబర్ 9052016928కు సంప్రదించాలని చెప్పారు.






## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
| --- | --- |

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232



## జామియా మసీదులో అవినీతి జరగలేదు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం జామియా మసీద్ కమిటీ వారికి వర్క్ బోర్డ్ ఇన్స్పెక్టర్ గౌస్ మొహద్దీన్ కార్వేటి నగరం జామియా మసీద్‌కు సంబంధించిన ఆదాయంపై ఆడిట్ నిర్వహించాలని ఏడు రోజుల లోపల పూర్తిచేయాలని కోరారు జామియా మసీద్ ప్రెసిడెంట్ పి. హమీద్ ఖాన్ దానిని అంగీకరించారు. మంగళవారం కొంతమంది గిట్టని వాళు దుష్ప్రచారం చేస్తున్నారు. మసీదు ఆదాయంలో అవకతవకలు జరుగుతున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇందుకు మూలంగా జామియా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ప్రజలు యువకులు మాట్లాడుతూ ఎలాంటి అవకతవకలు జరగలేదని ఏదైనా ఆడిటింగ్ చేయాలన్న వాళ్లు సిద్ధంగా ఉన్నారని ఎప్పుడైనా సరే వచ్చి అడిగితే సమాధానం చెప్పేదానికి సిద్ధంగా ఉన్నామని మీడియా ముఖంగా స్పష్టం చేశారు.

## శుభ్ దిన్ తిథి భోజన్ దాతలకు గొప్ప వరం

**:హెచ్.ఎం నాదముని రెడ్డి**

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** విద్యాలయాల్లో విద్యార్థులకు తిథి భోజన్ కార్యక్రమంలో భోజనం, రిఫ్రెష్మెంట్ అందించే గొప్ప అవకాశం దాతలకు ఒక వరం అని డీ.ఎం.పురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాదముని రెడ్డి పేర్కొన్నారు పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలు సరస్వతికి పూర్వ విద్యార్థి శేషరాజు 138మంది విద్యార్థులకి శుభదిన్ భోజన్ పేరిట మధ్యాహ్న భోజనంలో అరటిపండు,లడ్డు, కారపూస అందించారు.సింగపూర్ లో సాఫ్ట్వేర్ ఇంజినీర్ గా పనిచేస్తున్న శేషరాజు గత ఏడాది నుండి డీ.ఎం.పురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒకరోజు స్నేక్స్ అందిస్తున్నారని హెచ్.ఎం ధాత ఔదార్యాన్ని కొనియాడారు.తమ లేదా మీ కుటుంబ సభ్యుల శుభకార్యాలను పరిశర పాఠశాల విద్యార్థులకు శుభ దిన్ తిథి భోజనంలో ఏదో ఒక రిఫ్రెష్మెంట్ అందిస్తూ జరుపుకునేలా దాతలు ముందుకు రావాలని హెచ్.ఎం,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కోరుతున్నారు.కార్యక్రమం లో ఉపాధ్యాయులు మాలతి, కలైవాణి,సుమతి,వ్యాయామ సంచాలకులు కిషోర్ కుమార్,బొజ్జా రాము,హరి, డిల్లీ బాబు,రాములు,రంజిత్ కుమార్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులుగా నియాజ్



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న ముస్లిం మైనార్టీ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళ వారం పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులుగా నియాజ్, ప్రధాన కార్యదర్శిగా ఫయాజ్, ఉపాధ్యక్షులుగా యాకూబ్ ఖాన్, మున్న, కార్యవర్గ సభ్యులుగా ఇర్ఫాన్, జైలా, షారుక్, తాజు, రహంతుల్లా, ఇర్ఫాన్ ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన వారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు అంగన్వాడి కేంద్రాలలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణ రెడ్డి యుపిఎస్సి పాతపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేఖ,సబ్ యూనిట్ అధికారి జయశంకర్ మున్సిపల్ మేనేజర్ ఖాదర్ బాషా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నులి పురుగు లా నివారణ పద్ధతులను తెలియజేశారు. తప్పకుండా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్క 19 లోపు వారందరూ 400 ఎం.జి మాత్రలను చప్పరించి మింగాలని తెలియజేశారు. వీటిని వాడడం వలన మన కడుపులో ఉన్న నులిపురుగులు ఏలిక పాములు బద్దె పురుగు నాశనమవుతాయని అందువలన పిల్లలు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండి వారి యొక్క హెచ్. బి స్థాయిలు పెరిగి ఐరన్ లోపం లేకుండా వారు అన్ని రంగాలలోనూ ముందడుగు వేయుటకు అవకాశం ఉండును బయట తిరుగునప్పుడు తప్పక చెప్పులను కాళ్లకు వాడాలని మట్టిలో ఆడుకున్న తర్వాత తప్పక సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోవాలని పిల్లలకు తెలియజేశారు అలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని 13210 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం జరిగిందని తెలిపారు. మంగళవారం మిస్ అయిన వారు మాపాప్ దినము ఆగస్టు 20వ తేదీ తప్పక మాత్రలు పంపిణీ జరుగుతుందని తెలియజేశారు.ఈ సమాజంలో నులిపురుగులులేని ఆంధ్రప్రదేశ్ సాధించడమే ముఖ్య లక్షమని తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్‌పట్ల కుప్పంలో సంబరాలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ను ఇవ్వడంతో కుప్పంలో నాయి బ్రాహ్మణులు సంబరాలు చేసుకొన్నారు.సెలూన్‌లకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్న కూటమి ప్రభుత్వ నిర్ణయంపై కుప్పం మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సంధర్బంగా తిరుపతి గంగమ్మ ఆలయం నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు ఊరేగింపుగా వచ్చి, అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు నాయీ బ్రాహ్మణులు పాలాభిషేకం నిర్వహించారు.





అనంతరం కేక్ కట్ చేసి ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నారు. ప్రతిరోజూ కష్టపడే నాయి బ్రాహ్మణులకు ఈ నిర్ణయం ఎంతో మేలు చేస్తుందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర శ్రీకాంత్ , ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు,రాష్ట్ర నాయి బ్రాహ్మణల సాధికారిక సమితి అధ్యక్షులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ సభ్యులు వైద్యం శాంతారామ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు గోపీనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్, ఉమాపతి నాయుడు, నాను, తిరుపతి గంగమ్మ గుడి డైరెక్టర్ వినయ్, సతీష్ కుమార్, నాయీ బ్రాహ్మణుల సోదరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇంటి స్థలాలు కోసం అర్హులు ఆయన ప్రతివారిని ఆన్లైన్లో పెట్టాలి

**నగరి, మేజర్‌న్యూస్:** మండలంలోని తెరణి దళితవాడలో నివసించు అర్హులు ఆయన ప్రతివారికి ఇంటి స్థలాల కేటాయించాలని సచివాలయం కార్యదర్శికి సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శ కోదండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారానికి వచ్చిన తర్వాత ఇంటి స్థలాలకు సంబంధించి ఇచ్చిన మీ ప్రకారం గ్రామాల్లో ఆరోలైన అర్హులు ఆయన ప్రతివారికి ఆయా పంచాయతీ పరిధిలోని ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ భూమిలేని చోట ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వినియోగించి ఇంటి స్థలాలు భూమిని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధరణి దళితవాడలో ప్రభుత్వాలు మారిన కానీ వారికి ఇంటి స్థలాలు మాత్రం ఇవ్వలేదు ఎన్నికల అప్పుడు వాటర్గా చూసే రాజకీయ పార్టీలు ఎన్నికల తర్వాత సమస్యలను పట్టించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది ఇప్పటికైనా నగరి ఎమ్మెల్యే కూడా ఇలాంటి సమస్యల పైన కేంద్రీకరించి నిజమైన లబ్ధిదారులను గుర్తుంచి ఇంటి స్థలాలు ఇప్పించి పక్క గృహాలు నిర్మించాలని అధికార యంత్రంగా



నాదేశించాలని కోరారు . మండలంలో ఉన్న రెవెన్యూ అధికారులు ప్రతి గ్రామంలో కూడా అర్హులు ఆయన నిరుపేదలకు సచివాలయం ఆన్లైన్లో పెట్టించి ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఐ పార్టీ కోరుతున్నది సమస్యను పరిష్కరించకపోతే అన్ని పంచాయతీల్లో అర్హులను గుర్తించి ఇంటి స్థలాల్లో ఇప్పించే విధంగా అధికారులపై ఒత్తిడి తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేంత వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహిస్తామని అన్నారు. అనంతరం తెరని సచివాలయ కార్యదర్శి పేదల తర్వాత వ్యక్తిగత అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా , తెరని గ్రామం కమిటీ నాయకులు తంగరాజ్ లోకేష్ కార్తికేయన్ గిరిబాబు మురళి కస్తూరి కోమల సరో ప్రేమ అంజలి బుజ్జి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పొదుపు ఉపాధి హామీ పథకాలలో రాజకీయ జోక్యం వద్దు




**వాకాడు, మేజర్‌న్యూస్:** పొదుపు జాతీయ గ్రామీణ ఉపాశాన్ని పథకంలో కూటమి ప్రభుత్వ పార్టీల నాయకులు రాజకీయం చేసుకోవద్దని పేదల అభ్యున్నతికే నాటి ప్రభుత్వాలు పథకాలను ప్రవేశపెట్టాయని ఎంపీపీ సలహాదారుడు కొడవలూరు దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో స్త్రీ శక్తి భవనంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వివి రమణయ్య అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్వసభ సమావేశంలో పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ శాఖలపై అభ్యంతరాలను వ్యక్తం చేశారు, కల్లూరు సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి, నిడిగుర్తి సర్పంచ్ నాగరాజులు మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ పనులలో సర్పంచులు, గ్రామ సెక్రెటరీ తీర్మానం లేకుండానే పనులు జరుగుతాయని సూచించారు. ఎంపీడీవో శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఏపీఓ విజయ స్పందిస్తూ మండలంలో ఇప్పటివరకు జరుగుతున్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులు ను సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ తీర్మానం చేసిన తర్వాత జాబ్ కార్డు దారులు దగ్గర సంతకాలు తీసుకుని ప్రభుత్వ నిబంధన మేరకే పనులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సర్వసభ సమావేశంలో దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగు, ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకాలు ద్వారా అభివృద్ధి చెందాలనదే ప్రభుత్వం ద్యేయం కాబట్టి అధికార పార్టీ నాయకులు జోక్యం వలనే పేదలు అభివృద్ధి చెందలేకపోతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు, రాబోయే వర్షాకాలం సీజన్ రానున్నదని మండలంలోని అన్ని పంచాయతీలో విద్యుత్ సక్రమంగా అందేలా చూడాలని ఆయన కోరారు, ముఖ్యంగా ఇరిగేషన్ అధికారులు కృష్ణా జలాలు కండలేరు డ్యాం కు వస్తున్నాయని, ఇప్పటి నుంచే ఇరిగేషన్ అధికారులు చొరవ తీసుకుని స్వర్ణముఖి నదికి జలాలను రప్పిస్తే లోతట్టు చెరువులకు నీరు పంపించి జనవరి నెలలో సాగు చేసుకునే వారికి అనుకూలంగా ఉంటుందన్నారు, గ్రామాలలో రోడ్లు గుంతలుగా ఉన్నాయని త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు. తీర ప్రాంత గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కనీస మౌలిక వసతులు, సదుపాయలను కల్పించాలని కోరారు. ఈ సర్వసభ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఇన్చార్జి తాసిల్దార్ రఫీ, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు వాటం గారి వెంకట రమణయ్య, నిర్మల, ఎంపీటీసీ లు పి కృష్ణారెడ్డి, వాకాటి హేమలత, కరుణాకర్, గిరి, సర్పంచులు సర్పంచుల సంఘం అధ్యక్షుడు విజయ్ భాస్కర్ రెడ్డి, సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, నాగరాజు, రమణమ్మ, పుల్లమ్మ, పి ఆర్ ఏ ఈ కిరణ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమాంజలి, ఎం ఈ ఓ నసీం అలీ, ఏవో దీప, ఏపీఓ విజయ, ఏ ఈ ట్రాన్స్కో విజయలక్ష్మి, హౌసింగ్ ఏఈ భాస్కర్, సిడిపిఓ ముని కుమారి, వివిధ శాఖల సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో రామానుజ ట్రస్ట్ సభ్యులు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రం శ్రీమత్ రామానుజ కైంకర్యం ట్రస్టు తిరువనంతపూర్ భక్తులు భక్తి భావం చాటుకున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు ముక్కంటి ఆలయానికి రెండు గొడుగులు వేరేవాళ్ళ మీవ్వడం జరిగింది. రానున్న మహాశివరాత్రికి ముక్కంటి ఆలయ అధికారులు డిజైన్ చేసి ఇస్తే ఆలయానికి మరిన్ని గొడుగులు అందజేస్తామని ఎమ్మెల్యేకి తమిళనాడు భక్తులు హామీ ఇచ్చారు. గొడుగులు



వితరణ చేసిన తమిళనాడు భక్తులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికే ముక్కంటి ఆలయ కీర్తిని నలమూలలు విస్తరింప చేస్తూ ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు.

## ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**పలమనేరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఏపిపిటిడిఎన్ఎంయుఏ) రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తోంది. ఈక్రమంలో ఆగస్టు 12, 13 తేదీలలో అన్ని డిపోలు/యూనిట్లలో నిర్వహిస్తున్న గేట్‌ధర్నాలు పలమనేరు డిపోలో



కూడా ఉత్సాహంగా జరిగాయి. సీనియర్ నాయకుడు కె.వి.రమణ ఆధ్వర్యంలో రీజినల్ ప్రెసిడెంట్ మోహన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, జోనల్ జాయింట్ కార్యదర్శి యాగం రెడ్డి, డిపో ప్రెసిడెంట్ కేసు బాబు, డిపో సెక్రటరీ ఎన్.ఎం.రత్నం డెలిగేట్ శ్రీనివాసులు గ్యారేజ్ ఎంప్లాయిస్ నాయకులు ఢిల్లీ బాబు, హుస్సేన్, ఏడిసిఎల్ ఉమాపతి ఎన్ఎంయు ట్రాఫిక్ ఉద్యోగులు గ్యారేజ్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో పాల్గొన్న పలమనేరు ఎన్జీజీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు మాట్లాడుతూ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కాకపోవడంతో మాకు నిరసన తప్పలేదు. తక్షణమే పి ఆర్ సి, కమిషన్ ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలను అమలు చేయాలి. నాలుగు డిఏలు సరెండర్ లీవులు మధ్యంతర భృతి గ్రాట్యుటీ టెర్మినల్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలి. ప్రక్క రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకల్లో ఉచిత బస్సు పథకం అమలు కారణంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న కష్టాలు, సంస్థకు కలుగుతున్న ఆర్థిక నష్టాలను పరిగణనలోకి తీసుకొని, హేతుబద్ధమైన విధానంతో 'శ్రీశక్తి' పథకం అమలు చేయాలి. అలాగే ఆరు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి అర్హులైన సిబ్బందికి పదోన్నతులు కల్పించాలి" అని డిమాండ్ చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ మాట్లాడుతూ గవర్నర్‌పేట-2 డిపో 4.15 ఎకరాల స్థలాన్ని లులు సంస్థకు బదలాయించే ఉత్తర్వు రద్దు చేయాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ డిపో తరలింపును వెంటనే ఆపాలి" అని స్పష్టం చేశారు. జోనల్ జాయింట్ కార్యదర్శి యాగం రెడ్డి మాట్లాడుతూ 8వేల ఖాళీలను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలి.మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవు ఇవ్వాలి. గ్యారేజ్ సిబ్బంది సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. డిపో ప్రెసిడెంట్ కేసు బాబు, డిపో సెక్రటరీ ఎన్.ఎం.రత్నం,గ్యారేజ్ నాయకులు ఢిల్లీ బాబు, హుస్సేన్ మాట్లాడుతూ పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలి. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమయానికి వేతనాలు చెల్లించాలి. ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఎన్జీఓ సంఘ నాయకులు రమణ, శ్రీనివాసులు, ఇంతియాజ్, పురుషోత్తం, నారాయణ, బాలు తదితరులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు.

## పోషకాలను తీసుకోవడంలో నులిపురుగులు వల్ల ఆటంకం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పిల్లలు పోషకాలను తీసుకోవడం నులిపురుగుల వల్ల ఆటంకం కలుగుతుందని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంఈఓ రవి చెప్పారు. నులి పురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో



పలువురు విద్యార్థులకు ఆయన ఆల్బెండజోల్ మాత్రలను వేయడం జరిగింది. ఎంఈఓ రవి మాట్లాడుతూ మట్టి ద్వారా సంక్రమించే హెల్మిన్స్ దేశానికి ఒక ముఖ్యమైన ప్రజా ఆరోగ్య సమస్యగా మారింది అన్నారు.ప్రస్తుతం వయసు ఒకటి నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలు దాదాపు 22 కోట్ల మంది దేశంలో నులిపురుగుల ఇన్ఫెక్షన్ వల్ల ప్రమాదంలో ఉన్నట్టు ఒక అంచనా ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు.ఈ నులిపురుగుల వల్ల రక్తహీనత,పోషక ఆహార లోపం ఏర్పడి శారీరిక అభివృద్ధిని దెబ్బతీస్తాయన్నారు. ఈ నేపథ్యంలోనే పిల్లల్లో నులి పురుగులను సమూలంగా నిర్మూలించడానికి జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే 1-19 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రీస్కూల్ పాఠశాల వయస్సు గల పిల్లలందరికీ (నమోదు చేసుకున్న,నమోదు చేసుకోని) పాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రాల వేదిక ద్వారా,ఆరోగ్య సిబ్బంది ద్వారా ఆల్బెండజోల్ మాత్రలను ప్రతి ఆరు నెలలకు ఒకసారి పంపిణీ చేస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు. తద్వారా జీవన నాణ్యతను మెరుగుపరచడం, నులిపురుగులను తొలగించడం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ లక్ష్మన్నారు. అంతకుమునుపు 375 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్న భోజన విరామ సమయంలో వేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్‌ఎం పాండురంగయ్య, పలువురు ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదిమూలంపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

### నియోజకవర్గంలో పూర్తి బాధ్యతలు తిరిగి అప్పగించాలి

### నాగలాపురం మాజీ ఎంపీపీ మురళి డిమాండ్



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** టిడిపి పార్టీలోని వ్యతిరేకవర్గం పన్నిన కుట్రలో పార్టీ నుండి సస్పెండ్ అయిన సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై సస్పెన్షన్ ఎత్తివేయాలని టిడిపి సీనియర్ నాయకుడు, నాగలాపురం మాజీ ఎంపీపీ మురళి టిడిపి అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పిచ్చాటూరు మండల మాజీ ఎంపీపీ డి.గోవర్ధన్ రెడ్డి, నారాయణ మనం మండల మాజీ ఎంపీపీలు భక్తవత్సలం, గోవిందస్వామి, మాజీ జెడ్పిటిసి సుమాంజలి నాయుడు, మునిశేఖర్ రెడ్డి, పన్నూరు బాలాజీ తదితరులతో కలిసి మాట్లాడారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఎంతోమంది ఎన్నో ఇబ్బందులకు గురై నియోజకవర్గం వదిలి బయటి ప్రాంతాల్లో తలదాచుకోవడం జరిగిందన్నారు. అన్యాయంగా ఎన్నో కేసులను ఎదుర్కోవాల్సి వచ్చిందని వాపోయారు.2024 ఎన్నికల్లో ప్రాణాలు వొడ్డి ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమైన సత్యవేడులో ఎమ్మెల్యేగా ఆదిమూలాన్ని గెలిపించుకున్నామన్నారు. 2019లో వైసీపీ తరఫున పోటీ చేసి గెలిచిన ఆదిమూలం.. తిరిగి అదే నియోజకవర్గంలో 2024లో టిడిపి తరఫున పోటీ చేసి గెలవడం ఒక చరిత్ర అన్నారు. అలాంటి ప్రజాదరణ కలిగిన ఆదిమూలాన్ని ఓడించడానికి టిడిపి రెబల్ అభ్యర్థిగా పోటీచేసిన ఏతాటి రమేష్‌కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే హేమలత, మరికొందరు అగ్రకులాల నాయకులు ఆదిమూలం ఓడిపోవాలనే దురుద్దేశంతో కోట్లకు కోట్లు డబ్బులు తీసుకుని పని చేశారని మండిపడ్డారు. అయినా ఎస్సీ ఎస్టీ బీసీల నాయకులు అందరూ ఏకతాటిపై కొచ్చి ఆదిమూలాన్ని గెలిపించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కాలం తర్వాత సొంత పార్టీలోని వారే కుట్ర పన్ని..ఒక మహిళ విషయంలో ఆదిమూలం సస్పెండ్ అయ్యేలా చేశారని ధ్వజమెత్తారు. తరువాత ఆ కేసు కోర్టులో కొట్టివేసిన సంగతి విరితమే. రెండు నెలలకు ముందు సత్యవేడు నియోజకవర్గానికి సమన్వయకర్తగా శంకర్ రెడ్డిని అధిష్టానం నియమించారన్నారు. సమన్వయకర్త అంటే అందరినీ కలుపుకుని పార్టీని బలోపేతం చేసేలా వ్యవహరించాలి. కానీ అతను మాత్రం ఎవరైతే ఆదిమూలానికి ఎన్నికల్లో వ్యతిరేకంగా పనిచేశారో వారికి ప్రాముఖ్యత ఇస్తున్నాడే తప్ప పార్టీ పుట్టినప్పుడు నుండి జెండాలు మోస్తున్న నిజమైన టిడిపి నాయకులు, కార్యకర్తలను గాలికి వదిలేసాడని దుయ్యబట్టారు. రెండు రోజుల క్రితం జరిగిన సుపరిపాలన -తొలి అడుగు కార్యక్రమంలో కూడా ఆదిమూలం గెలుపుకు కృషి చేసిన ఏ ఒక్క వర్గానికి చెందిన నాయకులను పిలవకుండా అతనికి కావలసిన వారిని మాత్రమే మనిషికి రూ.200లు ఇచ్చి కార్యక్రమం నిర్వహించడం సిగ్గుచేటన్నారు. ఈ ఘటన తమను చాలా బాధించిందన్నారు. ఏ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యేకి చెప్పకుండా, నాయకులను పిలవకుండా, ఎమ్మెల్యే నుంచి ఏ పనులు చేయకుండా అతనిని డమ్మీని చేయడమే ధ్యేయంగా శంకర్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. అసలు నియోజకవర్గంలో సమన్వయకర్త అవసరం లేదని, అతని ప్రవర్తన ఇలాగే కొనసాగితే పార్టీ మనుగడకే కష్టమన్నారు. వారు చేసే ఇసుక, గ్రావెల్, ఎర్రచందనం దందాలకు ఎమ్మెల్యే ఆదిమూలం అడ్డు వస్తున్నారనే కారణంగా ఎలాగైనా అధి ష్టానం దృష్టిలో అతనిని డమ్మీ చేసి ఆ స్థానంలో వారికి నచ్చిన వ్యక్తిని 2029ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టాలనే దురుద్దేశంతో ఈ వ్యవహారం అంతా చేస్తున్నాడన్నారు. ఇకనైనా అధిష్టానం కళ్ళు తెరిచి సమన్వయకర్తను తొలగించి, ఎమ్మెల్యే ఆదిమూలంపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేసి సర్వాధికారాలు అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీ

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరిలో నులిపురుగు నివారణ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని పెద్ద శివాలయం, సుదర్శన్ నగర్, కాశీపేట 1,2 అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం ఉదయం నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. సిపిడివో శంషాద్ బేగం మాట్లాడుతూ, నులిపురుగులు వల్ల పిల్లలు, కిషోరీలు, బాల బాలికలలో పోషకాహార లోపం, రక్తహీనత, నీరసం,శారీరక, మానసిక ఎదుగుదల లోపం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని సిపిడివో శంషాద్ బేగం తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు ద్వారా ఈ సమస్యను సులభంగా నివారించవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, ఏంపిహెచ్ఏ ఏం.సత్యవేణి అంగన్వాడీ టీచర్స్, ఉదయకుమారి, భాగ్యమ్మ ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.



## ఫార్మకోవిజిలెన్స్‌పై అవగాన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర మెడికల్ కాలేజ్, తిరుపతిలోని ఫార్మకాలజి విభాగం ఆధ్వర్యంలో, ఇండియన్ ఫార్మ



కోపియా కమిషన్, నేషనల్ కోఆర్డినేషన్ సెంటర్, ఫార్మకోవిజిలెన్స్ ప్రోగ్రాం ఆఫ్ ఇండియా, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారంతో ఔషధ భద్రతా సంస్కృతిని నిర్మించడం ఫార్మకోవిజిలెన్స్‌పై అవగాహన కార్యక్రమ మనే నిరంతర వైద్యవిద్యా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమం మంగళవారం ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు, ప్రోగ్రామ్ షెడ్యూల్ ప్రకారం అనేక, వర్క్‌షాప్, సాంకేతిక ప్రాక్టికల్ సెషన్లతో నిర్వహించబడింది. ప్రారంభంలో రిజిస్ట్రేషన్ ప్రీ-టెస్ట్ నిర్వహించబడగా, శ్రీవేంకటేశ్వర మెడికల్ కాలేజ్, తిరుపతి అడిషనల్ డిఎమ్ఇ ప్రిన్సిపాల్ డా.జి.రవి ప్రభు మెడికల్ సూపరింటెండెంట్ డా.జె.రాధ ముఖ్యఅతిథులుగా, డాక్టర్ ఎ.ఎస్.కిరీటి, ఎం.డిప్రొఫెసర్, పీడియాట్రిక్స్ విభాగం వైస్-ప్రిన్సిపల్ పిజి అకాడెమిక్స్, డాక్టర్.ఎస్.సునీత, ఎం.డి ప్రొఫెసర్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం, డాక్టర్.ఎం.వెంకటేశ్వర్లు, ఎం.డి. ప్రొఫెసర్, బయోకెమిస్ట్రీ విభాగం వైస్-ప్రిన్సిపల్ అడ్మినిస్ట్రేషన్, డాక్టర్. డి.ఎస్.ఎన్. మూర్తి, ఎం.డి ప్రొఫెసర్, మైక్రోబయాలజీ విభాగం, వైస్ ప్రిన్సిపల్ యుజి అకాడెమిక్ హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అడిషనల్ డిఎమ్ఇ ప్రిన్సిపాల్ డా. జి.రవిప్రభు ప్రసంగిస్తూ ప్రతి ఆరోగ్య సంరక్షణ వృత్తిదారుడు ఔషధాల దుష్ప్రభావాలపై అవగాహన కలిగి ఉండాలనీ, ఫార్మకోవిజిలెన్స్ కేవలం ఒక విధానం కాదు, ఇది రోగుల భద్రతను కాపాడే మానవతా ధర్మం. ఫార్మకాలజి ప్రొఫెసర్ హెడ్‌ఆఫ్‌ద డిపార్ట్మెంట్, ఆర్గనైజింగ్ చైర్మన్ డా.యు. భారతి ప్రసంగిస్తూ ఫార్మకోవిజిలెన్స్ అనేది ఆధునిక వైద్యరంగంలో తప్పనిసరి. ఈ కార్యక్రమంలో డా.ఎల్.మీనాక్షి ఔషధ దుష్ప్రయోజనములపై శిక్షణను, డా.ఎస్.అంజన్‌కుమార్ టీకా అనంతర ప్రతికూల సంఘటనలుపై అవగాహనను, డా.ఇ.భార్గవి మెడికల్ పరికరముల భద్రత ప్రతికూల సంఘటన నివేదిక ను డా.ఎం.అమృత్ కిరణ్ కుమార్‌లో కొత్త కార్యక్రమాలను, డా.ఎం.రాధ ఫారమ్ నింపడంపై ప్రాక్టికల్ శిక్షణను,డా. ఆర్. రాజలక్ష్మి సాఫ్ట్ వేర్ పరిచయంను,డా. ఎన్. శరత్ చంద్ర హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ కు గల అవకాశాలును వివరించారు. డాక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఎన్. రాజ్యలక్ష్మి, ఎస్ఆర్ ,డాక్టర్ ఎం.సాగరిక, ఎస్ఆర్, డాక్టర్ ఎ. శివ సుష్మ, ట్యూటర్, డాక్టర్ ఎం.వి. కిషోర్ కుమార్ రెడ్డి, ట్యూటర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మకాలజీలు ఫార్మకో విజిలెన్స్ ప్రోగ్రాం నందు క్విజ్‌ని నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసిఎంఈలో మొత్తం 350 మందికి పైగా విద్యార్థులు పీజీలు, డెంటల్, ఫార్మసి విద్యార్థులు, ఫార్మకాలజీ విభాగ అధ్యాపకులు, రెసిడెంట్లు, ట్యూటర్లు, ఫార్మకాలజీ విభాగం నాన్-గజి టెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఏనుగుల దినోత్సవం




**పలమనేరు మేజర్ న్యూస్** రూరల్ మండలంలోని ముసలిమడుగు వద్ద వున్నా ఎలిఫెంట్ క్యాంపులో ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ అధికారులు ఘనంగా నిర్వహించారు. కర్ణాటక నుంచి వచ్చిన కృష్ణ,అభిమన్యు, దేవా, వినాయక, జయంతి,రంజన్ లతో పాటు కుప్పం, ననియాలా నుండి వచ్చిన జయంత్, వినాయక్ కుంకి ఏనుగులను పుష్పలతో అలకరించి వాటికీ ప్రత్యేక పూజల నిర్వహించారు. ప్రపంచ ఏనుగు దినోత్సవానికి వీక్షించేందుకు విచ్చేసిన విద్యార్థులు ఏనుగుల విన్యాసాలను తిలకించి చిన్నారులు ఆనందాల నడుమ వాటికి పళ్ళు, ఫ్రూట్స్ అందించారు. మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, సబ్ డీ.ఎఫ్.ఓ వేణుగోపాల్ మాట్లాడుతూ.... కర్ణాటక నుంచి వచ్చిన నాలుగు ఏనుగులతో పాటు కుప్పం ననియాల నుండి ఇంకో రెండు ఏనుగులు ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి వాటికి ప్రత్యేకమైనటు వంటి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంకా రెండు నెలల్లో వ్యవధిలో ట్రైనింగ్ పూర్తవుతోందని. ఇక నుండి చాకచక్యంగా అడవుల నుండి వచ్చిన ఏనుగులను పంట నష్టాలు, రైతుల ప్రాణనష్టం జరగకుండా అడ్డుకట్ట వేస్తామని. వాటిని అడవి మార్గంలోకి మళ్లించేందుకు చాలా తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఏనుగులకు పండ్లు పెట్టి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి,సబ్ డి. ఎఫ్. ఓ. వేణుగోపాల్, ఎఫ్.ఆర్. ఓ. నారాయణ, ఎఫ్ ఎస్ ఓ లు సుకుమార్, రమేష్, సురేంద్ర, అటవీశాఖ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులి పురుగు మాత్రలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మంగళవారం నారాయణ వనం జడ్పీ బాయ్స్ హై స్కూల్ లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా నులి పురుగులు (అల్బండజోల్) మాత్రలను విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశలో మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు.అలాగే కడుపులో నులిపురుగులు ఉండడం వల్ల ఆకలి కలగకపోవడం, కడుపు నొప్పి తో పాటు జీర్ణాశయంపై ప్రభావం చూపుతుందనాన్నారు. అనంతరం విద్య, వైద్య శాఖ అధికారులతో కలిసి నులిపురుగు మాత్రల పోస్టర్ లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చేతివృత్తులతోనే ఆర్థిక బలోపేతం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే ప్రతి మహిళ చేత్తువృత్తులను నేర్చుకుని తద్వారా ఆర్థిక బలోపితంతో కుటుంబానికి అండగా నిలవాలని జన శిక్షణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎం మోహన్, రాస్ కోఆర్డినేటర్ కరుణాకర్ నాయుడు పిలుపునిచ్చారు. రాస్ జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శివజ్యోతి నగర్ లో మూడు నెలల బ్యూటిషన్ ఉచిత శిక్షణ కోర్సు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. డాక్టర్ ఎం మోహన్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే ప్రతి మహిళ చేతివృత్తులు ద్వారా సాధ్యమన్నారు. ఆదాయ మార్గాల గురించి వివరించారు. బ్యూటిషన్ కోర్స్ వల్ల ఉపయోగాలు తెలియజేశారు. కరుణాకర్ నాయుడు మాట్లాడుతూ నేర్చుకున్న మహిళలు రాస్ పొదుపు సంఘాల ద్వారా ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. అనంతరం బ్యూటిషన్ కోర్సు కు సంబంధించిన ముడి సామాగ్రిని మహిళలకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి సుధాకర్ రెడ్డి, టీచర్ కే రాజేశ్వరి, శ్రీలత, 40 మంది మహిళలు పాల్గొన్నారు.



## రొంపిచెర్లలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో జాతీయ నులిపుగుల నివారణ దినోత్సవం నిర్వహించడం జరిగింది. సందర్భంగా మండలంలో వున్న అన్ని గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్స్ , కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలో అల్బెండ జోల్ మాత్రలు 1-19 వయసు పిల్లలందరికీ వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం మండల ఆరోగ్య. విద్యాధికారి ఎం. రాజేశ్వరీ మాట్లాడుతూ విద్యార్థులకు నులిపురుగుల ఒక లక్షణాలను ఏ విధంగా గుర్తించాలో వివరించారు. .కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, ఆహారం తిన్న వెంటనే మల విసర్జనకు వెళ్ళటం, బరువు కోల్పోవడం, భక్కపలచగా అవ్వడం, రక్తహీనత నీరసం, బలపాలు తినడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. స్కూళ్లకు హాజరు కానీ విద్యార్థులకు ఈనెల 25 వ తేదీ న మరలా వారికి అల్బెండ జోల్ వేస్తామని తెలిపారు. మండలంలో ఉన్న 78 పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 3948 మంది పిల్లలకు గాను 3913 మంది పిల్లలకు అల్బెండ జోల్ మాత్రలను పంపిణీ చేశామన్నారు. 99.1 శాతం కవర్ చేశామన్నా రు. మిగిలిన 35 మంది పిల్లలకు ఈ నెల 20వ తేదీన వేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ అమ్మాణ్ణి,సూపర్వైజర్ పంకజ, స్కూల్ ఉపాధ్యాయులు, ఎంఎల్‌హెపి గీతశ్రీ, ఏ.ఎన్.ఎం. సితారబీ, సుజాత, ఆశా కార్యదర్శిలు, అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** దేశ సంపద యువతేనని, వారి శక్తి సామర్థ్యాల పైన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఎస్వీయూ వీసీ సీహెచ్ అప్పారావు పేర్కొన్నారు. వర్సిటీ డైరెక్టర్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ ఎఫైర్స్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ యువజనోత్సవం వర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి అతిథులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో సగానికిపైగా యువత ఉండటం గర్వకారణమన్నారు. యువత నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మకత అనే అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. పాశ్చాత్య దేశాల సంస్కృతిని వీడి, భారతీ సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలి పిలుపునిచ్చారు. యువత దృష్టి ఉన్నత లక్ష్యాల వైపు ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని విచ్చినం చేసుకోరాదని హితువు పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యాక్రమంలో విద్యార్థులకు నాటిక ప్రదర్శన, వక్తృత్వ, పెయింటింగ్, రంగోళి పోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ భూపతినాయుడు, సెట్విన్ అధికారి మోహన్, ప్రొఫెసర్లు కే సుధారాణి, సురేంద్రబాబు, కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ, ఇండియా కూటమి నాయకులు అరెస్టు దారుణం

### కాంగ్రెస్ నాయకులు షేక్.కరీముల్లా



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏంపి ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి నాయకులు ఢిల్లీలో ఎన్నికలు కమిషన్ డిజిటల్ ఓటర్ లిస్ట్ ఇవ్వాలని, ఓటర్ జాబితా తప్పులు తడకలుక ఉందని, దాన్ని సరి చేయాలనీ ధర్నా చేస్తున్న నాయకులను అరెస్ట్ చేయడం దారుణమని కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ కరీముల్లా ఖండించారు. సోమవారం శ్రీకాళహస్తి పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన పత్రికా ప్రకటనలో ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు అనేది పునాది లాంటిదని, అలాంటి ఓటు ను ఎన్నికల కమిషన్ విలువ లేకుండా చేసిందన్నారు. ప్రతిపక్ష నేతలను ఎందుకు బెదిరిస్తున్నారు. ఈ ప్రశ్నలకు జవాబు ఇవ్వలేక అరెస్ట్ లు చేస్తారా ఈ పరిణామాలు చూస్తూ ఉంటే ఎన్నికలు కమిషన్, బీజేపీ ఒకటై ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నారని ఆయన విమర్శించారు.

## ఆధ్యాత్మిక ప్రవచనాలకు శ్రీకారం చుట్టిన శుఖబ్రహ్మాశ్రమం



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** వాయులింగేశ్వర దివ్య క్షేత్రంలో శుఖబ్రహ్మాశ్రమం ఆధ్వర్యంలో విద్యా స్వరూపానందగిరి ఆధ్వర్యంలో గజేంద్ర మోక్షాన్ని శ్రీకాళహస్తి పట్టణం వాసులకు మాన్యశ్రీ ఆముదాల మురళి చే ప్రవచనాలు వారం రోజులుగా జరపడం ఈరోజు ముగింపు కార్యక్రమం జరగడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ప్రముఖ పారిశ్రామికవేత్త జనార్దన్ పవర్ కూడా రావడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పనిచేసినప్పుడు శ్రీకాళహస్తిలో ఆధ్యాత్మిక వాతావరణం కోసం ఆధ్యాత్మిక ప్రవచనాలను జరపాలి అని చెప్పి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ శుఖ బ్రహ్మోత్సవం పీఠాధిపతి వారిని కోరుకుంటే వారు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న వారినందరిని కూడా ఆహ్వానించి శ్రీకాళహస్తి పట్టణ వాసులకు రామాయణము, మహాభారతము, మహాభాగవతం, శివపురాణము, గజేంద్రమోక్షాలు, ఇవన్నీ కూడా శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలోనే జరిపించే అవకాశం వెసులుబాటు మేము చేయడం జరిగింది. ఆ విధంగా చేయడం వల్ల శ్రీకాళహస్తిలో నడిబొడ్డులో ముత్యాలమ్మ గుడి వీధిలో ఆ కళ్యాణ మండపంలో ప్రవచనాలు అన్ని కూడా దేవస్థానం నిర్వహించి అందర్నీ కూడా ఆధ్యాత్మిక ప్రవచనాలు వైపు మళ్ళించడం జరిగింది. అయితే దురదృష్టవశాత్తు ఇప్పుడున్న ఈవో బాపి రెడ్డి అక్కడున్న ఏఈవోలు ఎటువంటి సమాచారం సేకరించుకోకుండా ఈ ప్రవచనాలకు మా దగ్గర పర్మిషన్ లేదని చెప్పడం అనేది చాలా దురదృష్టకరమైన పరిస్థితి, ఇకనైనా రాబోయే రోజుల్లో సుఖ బ్రహ్మాస్త్రము వారు ఏర్పాటు చేసే ఇటువంటి ఆధ్యాత్మి కార్యక్రమానికైనా శ్రీకాళహస్తి దేవస్థానమే శ్రీకారం చూస్తే ఆధ్యాత్మిక వాతావరణం బాగుంటుంది ప్రవచనాలు వినడం వల్ల భక్తి భావం పెరుగుతుంది భక్తి భావం పెరగడం వల్ల సమాజంలో అనేక (రుగ్మతలు)చెడు అలవాట్లు కూడా అరికట్టి అవకాశం ఉంటది కాబట్టి ఈ కోణంలో ఆలోచించాల్సిందిగా శాసన సభ్యులు సుధీర్ రెడ్డిని కూడా ఈ సందర్భంగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమాన్ని ఇంత విధంగా నిర్వహించిన రత్నం రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు కార్యక్రమంలో వడ్ల తంగళ్ బాలాజీ రెడ్డి, పేట జనార్ధన్, వెంకటరత్నం, స్థపతి కుమారు, తీగల భాను, ప్రసాద్, సుధీర్, తదితరులు పాల్గొనడం జరిగింది.